
బుధవారం 5 జూన్ 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## రికార్డు బ్రేక్ బాబు!

సీఎం పీఠంపై నాల్గవసారి! కుప్పం నుంచి ఎనిమిదొవసారి..

3

# జై బాబు.. జై జై బాబు!!

## శపథం నెరవేర్చుకుని గౌరవ సభలోకి చంద్రబాబు



- మార్పు కోసం కూటమికి పోటెత్తిన ఓట్లు
- 57 శాతం ఓట్లతో కూటమి రికార్డు
- 164 శాసనసభ, 21 లోక్‌సభ స్థానాల్లో ప్రభంజనం
- 39శాతం ఓట్లతో వైసీపీకి కేవలం 11 శాసనసభ, 4 లోక్‌సభ సీట్లు
- ప్రతిపక్ష హెూదా కూడా దక్కని జగన్‌రెడ్డి పార్టీ
- 23మంది మంత్రుల ఘోర పరాజయం
- 83 శాసనసభ స్థానాల్లో కూటమి అభ్యర్థులకు 30 వేలకు పైగా మెజార్టీలు
- లోక్‌సబ స్థానాల్లోనూ భారీ ఆధిపత్యం
- కుప్పంలో 27వేల ఓట్లకు పైగా పెరిగిన చంద్రబాబు మెజార్టీ
- పులివెందులలో 29 వేల ఓట్లు కోల్పోయిన జగన్‌రెడ్డి
- మంగళగిరిలో లోకేష్‌కు 91 వేల ఓట్ల ఆధిక్యత

రాష్ట్రంలో వైసీపీ మూకలు చిందించిన సామాన్యుల రక్తపు బిందువుల రంగు ఒకటే.. అరాచక పాలనలో అవమానాలకు గురైన ప్రజల భాష ఒకటే.. జగన్‌రెడ్డి మోసపు సంక్షేమంతో వంచనకు గురైన అభాగ్యపు పేదల నిట్టూర్పుల తీరు ఒక్కటే.. నిరంతరం పెరిగిన కరెంటు బిల్లుల మోత నాదం ఒక్కటే.. పాలక మూకల అవినీతి, దోపిడీల పర్యవసానం ఒక్కటే.. జగన్ బ్రాండ్ కల్తీ మద్యం బారిన పడినవారి మృత్యుఘోష ఒక్కటే.. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మహిళలపై నిరంతరం సాగిన దాడుల్లో బాధితుల హాహాకారాల సవ్వడి ఒక్కటే.. మోయలేని అప్పుల భారంతో వెల్లడైన సామాన్యుల నిరసనల సరిగమలు ఒకటే. కనుకనే.. కుల, మత, ప్రాంతాలకతీతంగా రాష్ట్ర ప్రజలు ఉమ్మడిగా ఓటు ఆయుధంతో సృష్టించిన ప్రజాస్వామిక నిశ్శబ్ద విప్లవంలో ఐదేళ్లుగా ప్రజాకంటక పాలన చేసిన ముఖ్యమంత్రి అని పిలవబడిన జగనాసురుడు వధించబడ్డాడు.

- పూర్తి కథనం 2లో..

## అతడే ఓ సైన్యం!

- తాత మహానాయకుడు..
- తండ్రి దార్శనికుడు..
- ఇరువురి పేరు నిలిపేలా.. లోకేష్
- సంచలనాలు సృష్టిస్తోన్న తెలుగు'తేజం

- వివరాలు 5 లో..

## మూడోసారీ కేంద్రంలో మోడీ ప్రభుత్వమే



- ఎన్డీయేకు 294 సీట్లు
- గట్టి పోటీ నిచ్చిన ఇండియా కూటమి
- కాంగ్రెస్‌కు పెరిగిన సీట్లు
- దక్షిణ భారతదేశం, ఒరిస్సాలో పుంజుకున్న ఎన్డీయే
- ఉత్తర ప్రదేశ్‌లో కాషాయ పార్టీకి ఎదురుదెబ్బ

11



## పవన్‌తో బాబు భేటీ

-కేబినెట్ ఏర్పాటుపై సాగిన మంతనాలు

4

## పతనం జారుడుబల్ల మీద వేగంగా.. పాతాళానికి వైసీపీ!

సకల జనుల తిరస్కారంతో దారుణ పరాభవం

- వివరాలు 9 లో..




రాష్ట్రంలో ఎన్డీయే కూటమి చరిత్రాత్మక విజయాన్ని సమోదు చేసిన క్షణంలో తన తల్లి భువనమ్మతో ఆనందాన్ని పంచుకుంటున్న టీడీపీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్

13

# జై బాబు.. జై జై బాబు!!

## శపథం నెరవేర్చుకుని గౌరవ సభలోకి చంద్రబాబు

- మార్పు కోసం కూటమికి పోటెత్తిన ఓట్లు
- 57 శాతం ఓట్లతో కూటమి రికార్డు
- 164 శాసనసభ, 21 లోక్‌సభ స్థానాల్లో ప్రభంజనం
- 39శాతం ఓట్లతో వైసీపీకి కేవలం 11 శాసనసభ, 4 లోక్‌సభ సీట్లు
- ప్రతిపక్ష హెూదా కూడా దక్కని జగన్‌రెడ్డి పార్టీ
- 23మంది మంత్రుల ఘోర పరాజయం
- 83 శాసనసభ స్థానాల్లో కూటమి అభ్యర్థులకు 30 వేలకు పైగా మెజార్టీలుబలోక్‌సభ స్థానాల్లోనూ భారీ ఆధిపత్యం
- కుప్పంలో 27వేల ఓట్లకు పైగా పెరిగిన చంద్రబాబు మెజార్టీ
- పులివెందులలో 29 వేల ఓట్లు కోల్పోయిన జగన్‌రెడ్డి
- మంగళగిరిలో లోకేష్‌కు 91 వేల ఓట్ల ఆధిక్యత



అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మంగళవారంనాటి ఓట్ల లెక్కింపులో ప్రజాగ్రహం కట్టలు తెంచుకొని పోటెత్తిన సముద్రపు కెరటాల్లా ఎగిసిపడింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఐదేళ్ల చీకటి పాలనకు తెరదించుతూ రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. ఐదేళ్లుగా ప్రజలు అనుభవించిన వేదనను నిరసిస్తూ కసితో తమ ఓటు ద్వారా జగనాసుర పాలనపై వేటు వేశారు.

రాష్ట్రంలో వైసీపీ మూకలు చిందించిన సామాన్యుల రక్తపు బిందువుల రంగు ఒకటే.. అరాచక పాలనలో అవమానాలకు గురైన ప్రజల భాష ఒకటే.. జగన్‌రెడ్డి మోసపు సంక్షేమంతో వంచనకు గురైన అభాగ్యపు పేదల నిట్టూర్పుల తీరు ఒక్కటే.. నిరంతరం పెరిగిన కరెంటు బిల్లుల మోత నాదం ఒక్కటే.. పాలక మూకల అవినీతి, దోపిడీల పర్యవసానం ఒక్కటే.. జగన్ బ్రాండ్ కల్తీ మద్యం బారిన పడినవారి మృత్యుఘోష ఒక్కటే.. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మహిళలపై నిరంతరం సాగిన దాడుల్లో బాధితుల హాహాకారాల సవ్వడి ఒక్కటే.. మోయలేని అప్పుల భారంతో వెల్లడైన సామాన్యుల నిరసనల సరిగమలు ఒకటే. కనుకనే.. కుల, మత, ప్రాంతాలకతీతంగా రాష్ట్ర ప్రజలు ఉమ్మడిగా ఓటు ఆయుధంతో సృష్టించిన ప్రజాస్వామిక నిశ్శబ్ద విప్లవంలో ఐదేళ్లుగా ప్రజాకంటక పాలన చేసిన ముఖ్యమంత్రి అని పిలవబడిన జగనాసురుడు వధించబడ్డాడు.

### ఊహకందని చారిత్రాత్మక తీర్పు

2019 ఎన్నికల్లో దేవుని స్క్రిప్టుగా జగన్‌రెడ్డిచే కొనియాడబడిన తీర్పు ఓట్ల లెక్కింపులో పూర్తిగా తిరగబడింది. తెదేపా- భాజపా -జనసేన కూటమిని రాష్ట్ర ప్రజలు 175 శాసనసభ స్థానాల్లో 164చోట్ల విజయపథంపై నడిపించారు. 25 లోక్‌సభ స్థానాల్లో కూటమికి 21చోట్ల లక్షల మెజార్టీలతో పట్టంగట్టారు. గత ఎన్నికల్లో 151 శాసనసభ స్థానాలు గెలుచుకున్న వైసీపీని ఈ ఎన్నికల్లో కేవలం 11కే పరిమితం చేశారు. శాసనసభ నియమాల మేరకు సభలో ప్రతిపక్ష పార్టీ గుర్తింపు పొందటానికి అవసరమైన 18సీట్లను కూడా గెలుచుకోలేని దుస్థితికి వచ్చిన అధికార వైసీపీ, కొత్తగా ఏర్పడనున్న శాసనసభలో ప్రతిపక్ష హెూదా లేకుండా వ్యవహరించాల్సిన పరిస్థితిని కల్పించుకుంది. 2019లో 22 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకున్న జగన్‌రెడ్డి పార్టీకి ముచ్చటగా నాలుగే మిగిల్చారు. ఈవిధంగా రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై భారీస్థాయిలో తిరుగుబాటు చేశారు.

### ఫలించిన చంద్రబాబు శపథం

రద్దుకానున్న రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కనుసంజ్ఞలతో ఆయన అనుచరగణం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబును పలుసార్లు హేళనలు, అవమానాలకు గురిచేశారు. ఈ పరంపరలో భాగంగా చంద్రబాబు సతీమణిపైనా వారు తీవ్ర అనుచిత వ్యాఖ్యలు చేయటం ప్రతిపక్ష నేతకు తీవ్రంగా కలచివేసింది. ఆ సందర్భంగా.. తీవ్ర ఆవేదనకు గురైన చంద్రబాబు.. జగన్‌రెడ్డి మూకలు శాసనసభను కౌరవ సభగా మార్చారని.. 2024 ఎన్నికల అనంతరం అధికార వైసీపీని ఓడించి శాసనసభను గౌరవ సభగా మార్చి ముఖ్యమంత్రిగా సభలో అడుగు పెడతానని శపథం చేసి చంద్రబాబు అప్పటి నుంచి సభా కార్యక్రమాలను బహిష్కరించారు. నిన్నటి ఓట్ల లెక్కింపుతో చంద్రబాబు శపథం నెరవేరనుంది.

### ఫలించిన కూటమి వ్యూహం

రాష్ట్ర ఎన్నికల్లో జగన్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చేయటం తన లక్ష్యమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చాలా కాలం క్రితమే స్పష్టం చేశారు. అనంతర పరిణామాల్లో.. జగన్‌రెడ్డి కుట్రలో భాగంగా అక్రమంగా అరెస్టు చేయబడి, చంద్రబాబు రాజమహేంద్రవరం జైలులో నిర్బంధంలో ఉన్నప్పుడు గత సెప్టెంబర్ 14న ఆయనను పరామర్శించడానికి వెళ్లిన పవన్ కల్యాణ్ అదే రోజున తెదేపాతో పొత్తు ప్రకటించారు. ఆయన ప్రయత్నాలతో భాజపా కూడా కూటమిలో కలిసింది. ఈ మూడుపార్టీల మధ్య పూర్తిస్థాయిలో ఓటు బదిలీకి కూటమి అగ్ర నాయకులు చేసిన కృషి ఫలించింది.

దీని ఫలితంగా నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో కూటమి 56.94 శాతం ఓట్లతో ప్రభంజనం సృష్టించింది. తెదేపాకు 45.45 శాతం, జనసేనకు 8.52 శాతం, భాజపాకు 2.97 శాతం ఓట్లు దక్కాయి.

గత ఎన్నికల్లో దాదాపు 50 శాతం ఓట్లు దక్కించుకున్న వైసీపీ ఈ ఎన్నికల్లో 10 శాతం ఓట్లను కోల్పోయి 39.42 శాతానికి పరిమితమైంది. కాంగ్రెస్‌కు 1.68 శాతం, సీపీఎంకు 0.13 శాతం, సీపీఐకు 0.04 శాతం ఓట్లు మాత్రమే లభించాయి.

### తెదేపా అంచనాల మేరకే ఫలితాలు

మే1న 40కి పైగా వెల్లడైన ఎగ్జిట్ పోల్స్‌లో ఒక్క కేకే సర్వే మాత్రమే మూడు పార్టీల కూటమికి 161 సీట్లు దక్కనున్నాయని తెలిపింది. మిగతా సర్వేల ఫలితాలు నిన్న కూటమి సాధించిన 165 స్థానాలకంటే చాలా దూరంగా మిగిలిపోయాయి.

అయితే తెలుగుదేశం పార్టీ అంతర్గత అంచనాలు వాస్తవానికి చాలా దగ్గరగా వచ్చాయి. మూడు పార్టీల కూటమి ఏర్పాటైన వెంటనే 2019 ఎన్నికల్లో ఆ పార్టీలు సాధించిన ఓట్ల ఆధారంగా ఈ ఎన్నికల్లో రెండుశాతం ఓట్లు అధికంగా వస్తే కూటమికి కనీసంగా 147 శాసనసభ స్థానాలు లభిస్తాయని, ఐదు శాతం ఓట్లు అధికంగా లభిస్తే 160కి పైగా సీట్లు లభిస్తాయని తెదేపా లెజిస్లేచర్ పార్టీ కార్యదర్శి, పోల్‌మేనేజ్‌మెంట్ సమన్వయకర్త కోనేరు సురేష్ పార్టీ అగ్రనాయకుల సమావేశంలో ఒక ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అదే నిజమైందని పలువురు తెదేపా అగ్రనేతలు మంగళవారం వ్యాఖ్యానించారు.

తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు, రాష్ట్రశాఖ అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పలు సభల్లో కూటమికి 160కి పైగా శాసనసభ సీట్లు లభిస్తాయని, లోక్‌సభ సీట్లను కూడా భారీస్థాయిలో గెలుచుకుంటామని చెప్పారు.

### కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీలు

రాష్ట్ర ప్రజలు ఆవిష్కరించిన ఈ ప్రజాస్వామిక విప్లవ ఫలితంగా ప్రతి నియోజకవర్గంలోను కూటమి అభ్యర్థులు తమ వైసీపీ ప్రత్యర్థులపై భారీ ఆధిక్యతను ప్రదర్శించారు. పది శాసనసభ నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు 70 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందారు. 17చోట్ల 50 వేల నుంచి 70 వేల ఆధిక్యతతో సీట్లను సొంతం చేసుకున్నారు. 24 నియోజకవర్గాల్లో కూటమి అభ్యర్థులు 40నుంచి 50 వేల మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. 32చోట్ల 30నుండి 40 వేలు, మరో 41 నియోజకవర్గాల్లో 20 నుండి 30 వేల భారీ మెజార్టీతో కూటమి అభ్యర్థులు శాసనసభకు ఎన్నిక కావటం విశేషం. క్లుప్తంగా.. మొత్తం 175 శాసనసభ స్థానాల్లో 124చోట్ల అనగా 71 శాతం సీట్లల్లో 20 వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొంది కూటమి ప్రభంజనాన్ని సృష్టించింది.

మంగళవారం రాత్రి 10 గంటల వరకు అందిన సమాచారం మేరకు.. మొత్తం 175 శాసనసభ స్థానాల్లో తెదేపా- భాజపా -జనసేన కూటమి 164 స్థానాల్లో విజయావకాశాలపై పట్టుసాధించి 94 శాతం స్ట్రైక్ రేటుతో దూసుకుపోయింది. తెదేపా పోటీ చేసిన 144 స్థానాల్లో 135చోట్ల గెలుపును ఖరారు చేసుకొని 95 శాతం స్ట్రైక్ రేటు సాధించింది. పోటీ చేసిన మొత్తం 21 స్థానాలను గెలుచుకొని జనసేన గెలుపు లక్ష్యాన్ని వంద శాతం ఛేదించి రికార్డు స్థాపించింది. పదింట్లో 8 స్థానాలు గెలుచుకొని భాజపా 80 శాతం స్ట్రైక్ రేటును సొంతం చేసుకుంది. గత ఎన్నికల్లో 151 శాసనసభ స్థానాలను గెలుచుకున్న వైసీపీ స్ట్రైక్ రేటు 86 శాతం ఉండగా.. నిన్న జరిగిన ఓట్ల లెక్కింపులో అది కేవలం 5.71 శాతానికి దిగజారింది.

### 20 జిల్లాల్లో ఖాతా తెరవని వైసీపీ

రాష్ట్రంలోని 25 జిల్లాల్లో అధికార వైసీపీ 20 జిల్లాల్లో కనీసం ఒక్క శాసనసభ స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. కూటమి ప్రభంజనలో మిగిలిన ఐదు జిల్లాల్లో రెండేసి సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. అధికార పార్టీ ఖాతా తెరచిన ఐదు జిల్లాలు.. అరకు, ఒంగోలు, రాజంపేట, కడప, కర్నూలు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా పూర్తి ఆధిపత్యాన్ని కనబరచిన కూటమి 20 జిల్లాల్లో అన్ని 144 శాసనసభ స్థానాలను గెలుచుకొని క్లీన్ స్వీప్ చేసింది.

### భారీ మెజార్టీల వివరాలు

మంగళగిరి శాసనసభ ఎన్నికలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 91,413 ఓట్ల ఆధిక్యాన్ని సాధించి రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచారు. గాజువాకనుంచి పల్లా శ్రీనివాసరావు 95,235 ఓట్ల ఆధిక్యంతో అగ్రస్థానంలో ఉన్నారు. భీమిలి నియోజకవర్గం నుంచి తెదేపా అభ్యర్థి గంటా శ్రీనివాసరావు (92,401 ఓట్ల ఆధిక్యం) మూడవ స్థానంలో నిలిచారు. తణుకునుంచి తెదేపా అభ్యర్థి అరిమిల్లి రాధాకృష్ణ (72,121 ఓట్ల ఆధిక్యం), కాకినాడ రూరల్‌నుంచి తెదేపా అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (72,040 ఓట్ల ఆధిక్యం), రాజమండ్రి సిటీ నుంచి తెదేపా అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ 71,404 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

### పెరిగిన చంద్రబాబు మెజార్టీ

కుప్పం నియోజకవర్గం నుండి తెదేపా అధినేత చంద్రబాబును ఓడించాలని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సకల ప్రయత్నాలు చేసినా ఆయన ఈ ఎన్నికల్లో తన ఆధిక్యతను 27,266 ఓట్లు పెంచుకున్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు 20,740 ఓట్ల ఆధిక్యత సాధించగా, నిన్నటి లెక్కింపులో అది 48,006 ఓట్లకు పెరిగింది.

### తగ్గిన జగన్ మెజార్టీ

గత ఎన్నికల్లో 90,543 ఓట్ల మెజార్టీని జగన్‌రెడ్డి సాధించగా.. ఈ ఎన్నికల్లో అది 61,176 ఓట్లకు పడిపోయింది. ఈమేరకు ముఖ్యమంత్రి ఈ ఎన్నికల్లో పులివెందులలో 29,367 ఓట్లను కోల్పోవడం గమనార్హం.

### తెదేపా అభ్యర్థుల అతి స్వల్ప మెజార్టీలు

మడకశిరలో ఎంఎస్ రాజు 351 ఓట్లు, గిద్దలూరులో ముత్తుముల అశోక్‌రెడ్డి 973, రాయచోటిలో మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 2495 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు.

### వైసీపీ విజేతలు

కూటమి అభ్యర్థులు భారీ మెజార్టీలతో విజయఢంకా మోగించగా.. అధికార వైసీపీ అభ్యర్థులు ఘోర పరాజయాలపాలయ్యారు. కడపటి సమాచారం మేరకు వారు కేవలం 11 స్థానాల్లోనే ఆధిక్యత సాధించారు.

ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమే గెలుపొందగా ఐదుగురు ఉప ముఖ్యమంత్రులతోపాటు మొత్తం మంత్రిమండలిలోని 23మంది మంత్రులు ఓటమి పాలయ్యారు. పెద్దిరెడ్డి ఆరువేలకుపైగా ఆధిక్యత సాధించగలిగారు. అరకు వ్యాలి, పాడేరు, బద్వేలు, తంబళ్లపల్లె, మంత్రాలయం మినహా అధికార పార్టీ గెలిచే.. ఆలూరు, రాజంపేట, ఎర్రగొండపాలెం, దర్శిలలో అధికార పార్టీ అభ్యర్థుల ఆధిక్యత స్వల్పంగా ఉంది.

చైతన్యరథం

# రికార్డు బ్రేక్ బాబు!



## సీఎం పీఠంపై నాల్గవసారి! | కుప్పంనుంచి ఎనిమిదొవసారి..

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కుప్పం అంటే చంద్రబాబు. చంద్రబాబంటే కుప్పం. మూడు రాష్ట్రాల సరిహద్దుల్లోవున్న ఒకప్పటి పేద నియోజకవర్గంతో చంద్రబాబుకున్న అనుబంధం అలాంటిది. అలాంటి కుప్పం నియోజకవర్గం నుంచి అపర చాణక్యుడు చంద్రబాబునాయుడు 18వ సార్వత్రిక ఎన్నికల్లో రెండు రికార్డులు సృష్టించారు. కుప్పంనుంచి వరుసగా 8వసారి శాసనసభకు ఎన్నికయ్యారు. అదే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ నాల్గవసారి రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్ర చరిత్రలో ఒకే నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ 8సార్లు విజయం సాధించిన, నాలుగుసార్లు ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన నాయకుడు చంద్రబాబు ఒక్కరే. రెండుసార్లు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బాబు, విభజితాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, చరిత్రపై చెరగని సంతకం చేశారు. వర్తమాన ఎన్నికల్లో అప్రతిహత విజయం సాధించిన చంద్రబాబు, నాల్గవసారి సీఎం పీఠాన్ని అధిష్టిస్తున్నారు. కుప్పంతో చంద్రబాబు అనుబంధం దాదాపు నాలుగు దశాబ్దాల నాటిది. 1989లో -మూడు రాష్ట్రాల సరిహద్దుల్లోని వెనుకబడిన కుప్పం నియోజకవర్గాన్ని తన రాజకీయ కర్మభూమిగా ఎంచుకున్న చంద్రబాబు, తొలిసారి గెలిచింది మొదలు 2024 వరకూ అప్రతిహత విజయాలు కొనసాగిస్తున్నారు. 1989లో 6918 ఓట్ల మెజారిటీ సాధించిన చంద్రబాబు.. 94లో 56588 ఓట్ల మెజారిటీ సాధించడం.. కుప్పం ప్రజలతో పెనవేసుకున్న ఆయన అనుబంధానికి అద్దం పడుతుంది. 99 ఎన్నికల్లో 65687 ఓట్లు, 2004లో 59585 ఓట్లు, 2009లో 46065 ఓట్లు, 2014లో 47121 ఓట్లు, 2019లో 20722 ఓట్ల మెజారిటీలతో సమీప ప్రత్యర్థులపై విజయం సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో సమీప ప్రత్యర్థిపై 48006 ఓట్ల మెజారిటీతో చంద్రబాబు విజయం సాధించారు.

ఈక్రమంలో కుప్పం నియోజకవర్గాన్ని అక్కడి స్థానికులు కలలో ఊహించని విధంగా అభివృద్ధి చేశారు. నీటిచుక్క కరవైన కుప్పం సెగ్మెంట్‌లో ఇజ్రాయిల్ టెక్నాలజీ తీసుకొచ్చి బంగారు పంటలు పండేలా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. సాగునీటి వసతికి అవకాశం లేని ప్రాంతంలో బిందు సేద్యాన్ని ప్రోత్సహించి.. ఉద్యాన పంటలతో రైతును రాజును చేసింది చంద్రబాబే. ఉద్యాన పంటల ఎగుమతులను ప్రోత్సహించి అంతర్జాతీయంగా ఈ ప్రాంతాన్ని అనుసంధానించారు. అలాగే.. ప్రయివేట్ మెడికల్ కాలజీ, ద్రవిడ యూనివర్శిటీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్.. ఇలా విద్యాపరంగానూ కుప్పం సెగ్మెంట్‌ను అభివృద్ధి బాటన నడిపి.. కుప్పం ప్రజలకు చంద్రబాబు ఆరాధ్యదైవమయ్యారు. రాష్ట్రంలో వైసీపీ హవా నడుస్తున్న నేపథ్యంలో తొలిసారి కుప్పం నియోజకవర్గం నుంచి చంద్రబాబు ఓడిపోతున్నారని, బాబు కోటకు బీటలు వారినట్టేనని పాలకపక్ష వైసీపీ అనైతిక ప్రచారం సాగించినప్పటికీ, కుప్పం ప్రజల్లో చంద్రబాబు పట్లవున్న నమ్మకం, గౌరవం ఏమాత్రం సడలిపోలేదు. .... ఓట్ల మెజారిటీ సాధించి చంద్రబాబు కుప్పం సెగ్మెంట్‌లో తనకుసాటి ఎవరూ లేరని నిరూపించుకున్నారు. విభజనకు ముందు 1994నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు, 2004 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకునిగా ఉన్నాడు. ఇండియా టుడే నుండి "ఐటి ఇండియన్ ఆఫ్ ద మిలీనియం", ద ఎకనమిక్ టైమ్స్ నుండి "బిజినెస్ పర్సన్ ఆఫ్ ద ఇయర్", టైమ్స్ ఆసియా నుండి "సౌత్ అసియన్ ఆఫ్ ద ఇయర్", ప్రపంచ ఎకనమిక్స్ ఫోరం డ్రీమ్ క్యాబినెట్‌లో సభ్యుడు వంటి పురస్కారాలతో పాటు అనేక పురస్కారాలు పొందారు. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలోనే కాదు, భారతదేశ రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు.

### సంక్షేమ కార్యక్రమాలు

1995 సెప్టెంబర్ 1న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, దశాబ్దాల తరబడి కార్యాలయాలకు పరిమితమైన ప్రభుత్వ ఉద్యోగులను ప్రజల వద్దకు పంపి ప్రజల వద్దకే పాలనను 1995 నవంబరు 1న ప్రారంభించారు. ఆర్థిక అసమానతలు లేని ఆరోగ్యకరమైన, ఆనందదాయకమైన అభ్యుదయాంధ్రప్రదేశ్ నిర్మాణమే కర్తవ్యంగా ఎంచుకొని 1997 జనవరి 1న జన్మభూమి కార్యక్రమాన్ని రూపొందించారు. అనేక సంక్షేమ పథకాలను చంద్రబాబు రూపొందించి అమలు చేశారు. సాంకేతికాభివృద్ధిని అర్ధం చేసుకొని 1998లో హైటెక్ సిటీని ప్రారంభించి, అనతికాలంలోనే ఐటి రంగంలో అగ్రగామిగా నిలబెట్టి ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయిలో గుర్తింపును తెచ్చారు. హైదరాబాద్ హైటెక్‌సిటీ ఒక అంతర్జాతీయ సంచలనం. రాష్ట్ర ప్రజల్లో ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన వాతావరణంలో సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలనే సదాశయంతో 1998 సెప్టెంబర్ 10న 'పచ్చదనం-పరిశుభ్రత' కార్యక్రమంలో దాదాపు 9.36 కోట్ల మొక్కలు నాటారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేసారు. బీసీలకు 33శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లు చిత్తశుద్ధితో చేపట్టారు.

2014 ఎన్నికల్లో విజయం సాధించి తొలిసారి నవ్యాంధ్ర ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించిన చంద్రబాబు.. ప్రజాభీష్టం మేరకు ప్రజా రాజధానిగా అమరావతిని ప్రకటించారు. రైతులు చంద్రబాబుపై ఉన్ననమ్మకంతో 32వేల ఎకరాల భూములను రాజధాని నిర్మాణంకోసం ఇచ్చారు. ఇది ప్రపంచంలో ఒక రికార్డు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆ ప్రాంతం నుంచే పాలించుకోవాలనే ఉద్దేశంతో రికార్డు సమయంలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ భవనాలను నిర్మించారు. పెండింగ్ ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ వచ్చారు. పోలవరం ప్రాజెక్టును 2019 నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. లోటు బడ్జెట్‌లో ఉన్నా కూడా రెండెంకెల వృద్ధి రేటును సాధించగలిగాడు. అనుబంధ రంగాలలో 22శాతం వృద్ధి సాధించి, నదుల అనుసంధానం చేసిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్ పెట్టారు. బీసీలకు ప్రత్యేకంగా సబ్‌ప్లాన్ తీసుకొచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్‌ను 2022 నాటికి దేశంలో మూడో అగ్రగామి రాష్ట్రంగా 2029 నాటికి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా, 2050 నాటికి ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా రూపొందించాలన్నదే చంద్రబాబు సంకల్పం. 2019లో వైసీపీ గెలుపుతో విధ్వంస పాలకుడి చేతిలో రాష్ట్రం సర్వనాశనమైంది. తిరిగి వర్తమాన ఎన్నికల్లో అప్రతిహత విజయం సాధించిన చంద్రబాబు -రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెడతారని రాష్ట్ర ప్రజలు ఆశగా చూస్తున్నారు.

## తిరుగులేని తీర్పు ఇచ్చారు

### ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు



న్యూఢిల్లీ: ఏపీలో బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఎన్డీఏ కూటమికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుగులేని విధంగా తీర్పును ఇచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. కూటమి అభ్యర్థులను దీవించిన ఏపీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని ట్వీట్ చేశారు. ఈ మహత్తర విజయం నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, టీడీపీ, జనసేన, ఏపీ బీజేపీ కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఏపీ సర్వతోముఖాభివృద్ధికి మేం కృషి చేస్తాం. రాబోయే రోజుల్లో ఏపీ మరింత అభివృద్ధి చెందేలా పాటుపడతామని ప్రధాని మోదీ వివరించారు.

## ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగిద్దాం

### చంద్రాబాబుకు రేవంత్ అభినందనలు



హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించటంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అభినందనలు' అంటూ ట్వీట్ చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలను కొనసాగిస్తూ, సమస్యలను పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథం వైపు సాగుదామని ఆకాంక్షించారు.

## చంద్రబాబు పాలనలో ఏపీ దూసుకెళ్లాలి: స్టాలిన్



చెన్నై: ఏపీలో టీడీపీ, దాని మిత్రపక్షాలు అద్భుత విజయాలు నమోదు చేయడం పట్ల తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు, టీడీపీ విజయదుందుభి మోగించడం పట్ల శుభాభినందనలు తెలియజేస్తున్నాను. మీ నాయకత్వంలో ఏపీ పురోగతి సాధించాలని, రాష్ట్రంలో శ్రేయస్సు వెల్లివిరియాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రజల ఆశలను, వారి కలలను సాకారం చేస్తారని ఆకాంక్షిస్తున్నాను అంటూ సీఎం స్టాలిన్ ట్వీట్ చేశారు.

## ఏమైందో తెలీదు!



- సీఎం జగన్ నోట బేల మాటలు
- భారీ ఓటమితో దిగాలు
- పదవికి రాజీనామా.. గవర్నర్‌కు లేఖ
- జోక్‌గా మిగిలిన 'వైనాట్ వన్ సెవెంటీఫైవ్'
- దేశం షాక్ తిందంటూ.. జగన్‌పై సెటైర్లు

అమరావతి (చైతన్య రథం): సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వైసీపీకి అశనిపాతమయ్యాయి. ఫలితాలు ఇలా వస్తాయని అనుకోలేదని, ఆశ్చర్యానికి గురి చేశాయని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు, అవ్వతాతలకు, యువతకు, రైతుకు ఎంతో చేశాం. వాళ్ల కష్టం మా కష్టమనుకున్నాం. కోట్ల ప్రజలకు వైసీపీ ఎంతో సంక్షేమం అందించాం. అంతమంది ప్రేమానురాగాలు, ఆప్యాయతలు ఏమయ్యాయో తెలీదు' అంటూ జగన్ బేలమాటలకు పరిమితమయ్యారు. 'వైనాట్ వన్ సెవెంటీఫైవ్' నినాదంతో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జగన్ టీం.. పోటెత్తిన పోలింగ్ కూటమికే అనుకూలమంటూ రాష్ట్రం మొత్తం నిర్ధారణకు వచ్చినపుడూ నిబ్బరాన్నే ప్రదర్శించారు. కోర్టు అనుమతితో లండన్ టూర్‌కి వెళ్తూ కూడా జగన్.. దేశాన్ని నిభిడాశ్చర్యానికి గురి చేసే ఎన్నికల ఫలితాలే రాబోతున్నాయని, వైసీపీ భారీ గెలుపుతో అంతా షాక్‌కి గురవుతారని గట్టిగానే వ్యాఖ్యానించారు. కూటమి భారీ గెలుపు ఖాయమంటూ ఎగ్జిట్ పోల్స్ వెల్లడైనపుడూ.. వైసీపీ నేతలెవ్వరూ వీసమంత కంగారు కూడా ప్రదర్శించలేదు. అయితే, ముందు జగన్ ప్రకటించినట్టుగానే దేశం మొత్తాన్ని షాక్‌కు గురి చేస్తూ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. కాకపోతే.. కూటమి దిగ్విజయం సాధించింది. దీంతో, వైసీపీ శిబిరం మొత్తం సైలెంటైపోయింది. నేతలెవ్వరూ ఒక్కమాట కూడా మాట్లాడకుండా.. రహస్య ప్రదేశాలకు వెళ్లిపోయారు. భారీ ఓటమితో సీఎం జగన్ తన పదవికి రాజీనామా చేశారు. జగన్ తన రాజీనామా లేఖను గవర్నరుకు పంపించారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఘోర ఫలితాలను చవిచూడటంతో, జగన్ మాత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇలాంటి ఫలితాలను అసలు ఊహించలేదంటూ దిగాలుగా ప్రకటించారు. అక్క చెల్లెమ్మల ఓట్లు ఎటు పోయాయో అర్ధం కావడం లేదని వ్యాఖ్యానించారు. పింఛన్లు అందుకున్న అవ్వా తాతల ఓట్లు ఏమయ్యాయో తెలియడం లేదన్నారు. 'ఎన్నో పథకాలతో ప్రజలకు అండగా ఉన్నాం. పథకాలు అందుకున్న వారి అప్యాయత ఏమైందో తెలియదు. ప్రజలకు మంచి చేసినా ఓటమి పాలయ్యాం. 54 లక్షలమంది రైతులకు పెట్టుబడి సాయం చేశాం. రైతన్నలను అన్ని రకాలుగా ఆదుకున్నాం. అరకోటి రైతన్న ప్రేమ ఏమైందో అర్థం కావడం లేదు. డ్వాక్రా మహిళలు, ఆటో డ్రైవర్లు, గీత కార్మికులు, రాజకుమాలకు, నాయీబ్రాహ్మణులకు, మత్స్యకారులకు అండగా ఉన్నాం. ఇన్ని కోట్లమందికి ఎంతో మేలు చేసినా ఓడిపోయాం. మ్యానిఫెస్టో హామీలను 99 శాతం అమలుచేశాం. పేద పిల్లల చదువుల కోసం ఎంతో సాయం చేశాం. గ్రామాల్లో ఎన్నడూ చూడని సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశాం. నిబద్ధతగల ప్రభుత్వంగా పని చేశాం. 2.7లక్షల కోట్ల రూపాయలు ఇంటివద్దకే అందించాం. అయినా, ప్రజల తీర్పును తీసుకుంటాం. మంచి చేయడానికి ఎప్పుడూ ముందుంటాం. పేదవాడికి అండగా ఉంటూ గళం విప్పుతాం. పెద్దవాళ్ల కూటమిలోని భాజపా, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు అభినందనలు. ఎన్నిచేసినా మా ఓటు బ్యాంకును 40 శాతానికి తగ్గించలేకపోయారు. ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొని ముందుకుసాగుతాం' అని జగన్ వ్యాఖ్యానించారు.

చైతన్యరథం

# తగ్గాడు.. నెగ్గాడు!

## వర్తమాన రాజకీయాల్లో పవ'నిజం' | 'పవర్' స్టార్ అంటూ అభిమానుల కేరింతలు



అమరావతి (చైతన్య రథం): జగన్.. గుర్తుపెట్టుకో. నిన్ను అథ:పాతాళానికి తొక్కకపోతే నాపేరు పవన్ కళ్యాణ్ కాదు. నా పార్టీ జనసేన కాదు. ఎన్నికల ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్ కదుపుమండి చెప్పిన రియలిస్టిక్ డైలాగ్ ఇది. చేసిన సవాల్ నిలబెట్టుకున్నాడు. జగన్ పార్టీ వైసీపీని చంద్రబాబు, నరేంద్రమోదీ సాయంతో అథ:పాతాళానికి తొక్కేశాడు. పవన్ ఓ పొలిటికల్ బ్రోకర్, పొలిటికల్ జోకర్ అంటూ సెటైర్లు వేసిన వైసీపీ మూకల నోళ్లు మూయించాడు. వంగా గీతకు ఆయువుపట్టులాంటి పిఠాపురం సెగ్మెంట్ నుంచి పవన్ గెలిచే అవకాశమే లేదంటూ పిచ్చికూతలు కూసినవాళ్ల పళ్లు రాలేలా.. 65వేల పైచిలుకు భారీ మెజార్టీతో పవన్ కల్యాణ్ విజయం సాధించి వర్తమాన ఎన్నికలకు హీరోగా నిలిచాడు.

### పొలిటికల్ 'పవర్ స్టార్..

"కొన్నిసార్లు రావడం లేటు అవ్వొచ్చేమో గానీ, రావడం మాత్రం పక్కా" పవన్ కల్యాణ్ పలికిన సంభాషణే ఇది. ఆయన రాజకీయాల్లో త్వరగానే వచ్చారు. కానీ, అధ్యక్షా అని పిలవడానికి పదేళ్లు రాజకీయ క్షేత్రంలో యుద్ధమే చేశారు. ఆయన శక్తి, సామర్థ్యమేంటో ప్రత్యర్థులకు తెలుసు. అందుకే పేదలకు నీడలా నిలబడదామనుకున్న చెట్టులాంటి పవన్ను పడగొట్టాలనుకున్నారు. వ్యక్తిగత విమర్శలతో ఆయన హృదయాన్ని ముక్కలుగా కోయాలనుకున్నారు. దత్తపుత్రుడనే మాటలతో దాడి చేశారు.. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకూ ప్రతిఒక్కరూ మేకుల్లాంటి మాటలతో మానసికంగా కుంగదీయాలనుకున్నారు. కానీ, పవన్ ఉక్కు సంకల్పం ముందు అవన్నీ ముక్కలయ్యాయి. జనమే ప్రభంజనమై ఆయన్ను గెలిపించారు. రాజకీయ క్షేత్రంలో ఒక్కడిగా అడుగు పెట్టిన పవన్.. ప్రజాభిమానంతో నేటి ఆంధ్రప్రదేశ్ రాజకీయ యవనికపై సరికొత్త చరిత్ర లిఖించడానికి ముందడుగు వేయబోతున్నారు. పదేళ్లు పదవి, అధికారంవంటివి లేకుండా 'అజ్ఞాతవాసం'లాంటి జీవితం సాగించిన పవన్ ఇప్పుడు.. అధ్యక్షా అంటూ అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతున్నారు.

### విలాస జీవితం వదిలి...

సూట్ కేసులతో డబ్బులు పట్టుకొని ఇంటిముందు నిలబడే నిర్మాతలు.. విలాసవంతమైన జీవితం.. ఫారిన్ ట్రిప్పులు.. ఇవేవీ పవన్‌కు సంతృప్తినివ్వలేదు. ఎక్కడికి వెళ్లినా, ఏ సినిమా చేస్తున్నా ఒకటే ఆలోచన. 'తనని ఆరాధించే, అభిమానించే వారి కోసం ఏదైనా చేయాలి'. అందుకు ప్రజాక్షేత్రమే తనకు సరైన వేదిక అని భావించారు. రాజకీయాల్లోకి ప్రవేశించడమంటే పులి మీద స్వారీ. దాన్ని చాలా దగ్గరినుంచి చూశాడు. తనది సుదీర్ఘ రాజకీయ ప్రయాణమని తెలుసు. నేరుగా రాజకీయ రణక్షేత్రంలో దిగితే ఏ జరుగుతుందో కూడా తెలుసు. అందుకే అప్పుడే అవిర్భవించిన ఆంధ్రప్రదేశకు అనుభవజ్ఞుడైన పాలకుడు కావాలనే ఉద్దేశంతో తెదేపా అధినేత చంద్రబాబుకు మద్దతు తెలిపాడు. ఎన్డీయేతో మైత్రిని కొనసాగించారు.

### పదేళ్లు మొక్కవోని దీక్షతో..

సాధారణంగా ఎన్నికల్లో ఓడిపోతే ఏ రాజకీయ నాయకుడికైనా ఒకవిధమైన నిర్లిప్తత ఆవరిస్తుంది. కానీ, జనసైనికులు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండేలా పవన్ సన్నద్ధం చేశారు. ప్రజాభీష్టం మేరకు భారీ మెజార్టీతో గెలిచిన వైకాపాపై వెంటనే దుమ్మెత్తిపోయడం సరికాదన్న రాజకీయ విజ్ఞతను ప్రదర్శిస్తూ దాదాపు ఏడాది పాటు పెద్దగా విమర్శల జోలికి పోలేదు. నెమ్మదిగా అధికారం మత్తు తలకెక్కిన వైకాపా వ్యవస్థలను నిర్వీర్యం చేయడం మొదలుపెట్టింది. ప్రశ్నించిన జన సైనికులపై దాడులకు తెగబడింది. దీంతో జనసేనాని స్వయంగా రంగంలోకి దిగి వైకాపా ప్రభుత్వ దమనకాండను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం మొదలుపెట్టారు. పార్టీ నడపాలంటే డబ్బులు కావాలి. అందుకోసం తాను వద్దనుకున్న సినిమాలను మళ్లీ చేశారు. ఆయన సినిమాలకు ఏపీ ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులు అన్నీఇన్నీ కావు. వాటిని కాచుకుని నిలబడ్డారు. సామాన్యుల్లో అసామాన్యుడిగా దూసుకెళ్లారు. 'సీఎం.. సీఎం' అని అభిమానులంటే 'ముందు నన్ను గెలిపించండి..' అంటూ వినమ్రంగా అడగగలిగిన రాజకీయ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది పవన్ కల్యాణ్. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తే.. తన పార్టీ ఫండుతో ఆ కుటుంబాలకు ఆర్థికసాయం చేసి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు.

2019 అసెంబ్లీ ఎన్నికల్లో.. రెండుచోట్ల పోటీ చేస్తే రెండూ ఓడిపోయాడు పవన్ కల్యాణ్. గెలిచిన ఒకే ఒక్క సీటూ వైసీపీ పక్షాన చేరింది. ఇక జనసేన ఖేల్ ఖతం అన్నారంతా. పవన్‌ని ఎద్దేవా చేయని వైసీపీ నాయకుడు లేడు. జగన్ అయితే పవన్ కల్యాణ్ పేరుని ఉచ్చరించడానికి కూడా ఇష్టపడలేదు. ఒక్కసీటు కూడా లేకుండా, కనీసం అధినేత గెలవకుండా ఐదేళ్లపాటు రాజకీయాల్ని నడిపించడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. 2024 ఎన్నికల వరకూ ఈ పార్టీ ఉంటుందా? ఊడుతుందా? అనే అనుమానాల మధ్య ఐదేళ్ల పాటు నిలబెట్టాడు. ఏపీ రాజకీయాల్లో చక్రం తిప్పాడు. జగన్విముక్త రాష్ట్రం నెలకొల్పాలన్న కసితో.. జగన్ వ్యతిరేక రాజకీయ పక్షాలను ఒకతాటిపైకి తెచ్చే సారథ్యం వహించాడు. మైత్రికి చంద్రబాబును ఒప్పించి.. బీజేపీని కిందికి దించిన జనసేనాని.. పోటీ చేసిన 21 స్థానాల్లో 20 స్థానాలు కైవసం చేసుకున్నాడు. వైసీపీని మట్టికరిపించాడు. రియల్ గేమ్ ఛేంజర్ అవతారమెత్తిన జనసేన పార్టీ ప్రస్థానం.. అనిర్వచనీయం, అనితర సాధ్యం. 'గుర్తు పెట్టుకో జగన్.. నిన్నూ నీ పార్టీనీ భూస్థాపితం చేయకపోతే నా పేరు పవన్ కల్యాణే కాదు, నాది జనసేన పార్టీనే కాదు' అని తొడగొట్టినప్పుడు పవన్‌లో ఆవేశం మాత్రమే కనిపించింది. ఓ నికార్సయిన హీరోలానే ప్రగల్భాలు పలుకుతున్నాడే అనుకొన్నారంతా. కానీ పవన్ చేసి చూపించాడు. ఇప్పుడు వైసీపీ నామరూపాలు లేకుండా పోయిందంటే, ఆ క్రెడిట్‌లో మేజర్ షేర్ పవన్ కల్యాణ్‌దే. చంద్రబాబు అక్రమ అరెస్టునుంచి ఏపీ రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. ఆ క్షణం.. 'పొత్తు' రాజకీయాలతో టీడీపీకి బేషరతుగా మద్దతు పలికాడు పవన్. ఈరోజు నుంచే గాలులన్నీ కూటమి వైపు మళ్లాయి. ఫలితం ఇప్పుడు మనం చూస్తూనే ఉన్నాం. పిఠాపురంలో పవన్ భారీ మెజార్టీతో గెలవడమే కాదు. ఏకంగా 20 స్థానాల్లో తన అభ్యర్థుల్ని గెలిపించాడు. టీడీపీ విజయంలో పరోక్షంగా, ప్రత్యక్షంగా తన పాత్ర పోషించాడు. భాజాపాని పొత్తులోకి లాక్కురావడం, భాజాపా కోసం కొన్ని సీట్లు త్యాగం చేయడం ఇవన్నీ పవన్ నిష్పక్షపాత రాజకీయాలకు అద్దంపట్టాయి. కేవలం 21 సీట్లేనా అది ఎద్దేవా చేసినవాళ్లకు పవన్ ఇప్పుడు సమాధానం చెప్పాడు. ఎన్ని సీట్లలో పోటీ చేశామన్నది కాదు, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చేశామా? లేదా? అనేదే ముఖ్యం అని చెప్పిన పవన్.. ఇప్పుడు తన త్యాగాలకు తగిన ప్రతిఫలం అనుభవిస్తున్నాడు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా ఉండడానికి పవన్ చేసిన త్యాగాలు ఇప్పుడు సత్ఫలితాలిచ్చాయి. తాను గెలవడమే కాదు. టీడీపీనీ, బీజేపీని గెలిపించడానికి పవన్ తీసుకొన్న నిర్ణయాలు ఇతోధికంగా సాయం చేశాయి. వైకాపాకు కనీసం ప్రతిపక్ష హోదా లేకుండా చేయడంలో పవన్ తీసుకొన్న నిర్ణయాలు బలంగా పనిచేశాయి. ఇప్పుడు అధికారపక్షం, ప్రతిపక్షం రెండూ పవన్‌వే. ఇవి చాలవూ.. పవన్‌ని గేమ్ ఛేంజర్ అని చెప్పడానికి.పవన్‌ని అభిమానులంతా 'పవర్ స్టార్' అని పిలుస్తారు. ఆ పిలుపు పవన్‌కు నచ్చదు. పవర్‌లోకి వచ్చినప్పుడు అలా పిలవండి అని తరచూ చెప్పేవాడు పవన్. ఇప్పుడు పవన్ అనే పేరు ముందు 'పవర్ స్టార్' అనే అక్షరాలు చేరిపోవడానికి ముచ్చటపడతాయి. ఆ బిరుదుకు పవన్ అక్షరాలా అర్హుడు.

## కర్తవ్యాన్ని మరువను

- ఈ గెలుపు ఐదుకోట్ల ప్రజల ఆకాంక్ష
- డబ్బుకోసం రాజకీయాల్లోకి రాలేదు
- సగటు మనిషి కష్టం చూసి వచ్చా
- జనసేన కార్యాలయంలో పవన్ వ్యాఖ్య

అమరావతి (చైతన్యరథం): తాను ఏరు దాటాక తెప్ప తగలేసే రకం కాద ని, ఇచ్చిన మాటకు కట్టుబడి కర్త వ్యాన్ని విస్మరించనని జనసేన అధినేత పవన కళ్యాణ్ వ్యాఖ్యానిం చారు. మం గళవారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ.. జనసేన గెలుపు ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపమ న్నారు. ఇదికక్ష సాధింపుల సమయం కాదని.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బలమైన పునాదులు వేసే సమయ మని పార్టీ శ్రేణులకు చెప్పారు. ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు గుర్తు న్నాయన్నారు.పోటీ చేసి గెలిచింది 21 సీట్లలో అయినా 175 సీట్లలో గెలిపిస్తే ఎంతబాధ్యత ఉంటుందో అంతే బాధ్యతగా పని చేస్తామన్నారు. 'ప్రజలకు జవాబు దారీతనం చెప్పే ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడుతుంది. జగన్ నాకు వ్యక్తిగత కక్ష లేదు. కక్ష సాధింపు కోసం మనకి జనం అధికారం ఇవ్వలేదు. ఐదు కోట్ల ఆంధ్రులకు న్యాయం చేయాలి' అన్నారు. ఇంకా పవన్ మాట్లాడుతూ నా జీవితం ఎప్పుడూ దెబ్బలు తినడమే. సినిమా పరంగా తొలిప్రేమ విజయం.. రాజకీయాల్లో ఈ విజయం. డబ్బు, పేరు కోసం నేను రాజకీయాల్లోకి రాలేదు. సగటు మనిషి కష్టం చూసి వచ్చా. 2019లో పోటీ చేసిన రెండుచోట్లా ఓడినప్పుడు నా పరిస్థితి ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. గెలుపోటములను సమానంగా తీసుకుంటున్నా. ఆకాశమంత విజయాన్నిచ్చిన పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నా. తెలుగుదేశం నేత వర్మకు ప్రత్యేక కృతజ్ఞతలు. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలిపించలేదు.. రాష్ట్రంలో ఐదుకోట్లమందిని గెలిపించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం" అని పవన్ స్పష్టం చేశారు.

## పవన్‌తో బాబు భేటీ

### -కేబినెట్ ఏర్పాటుపై సాగిన మంతనాలు

అమరావతి (చైతన్యరథం): ఎన్నికల ఫలితాల్లో విస్పష్టమైన మెజారిటీ రావడంతో తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పవన్ సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా భేటీ అయిన నేతలు.. ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించినట్లు సమాచారం. ఎన్డీయే సమావేశానికి హాజరయ్యే అంశంపైనా ఇరువురు నేతలు సమాలోచనలు జరిపినట్లు సమాచారం.









# అతడే ఓ సైన్యం!

## తాత మహానాయకుడు.. ◆ తండ్రి దార్శనికుడు..

## ఇరువురి పేరు నిలిపేలా.. లోకేష్ ◆ సంచలనాలు సృష్టిస్తోన్న తెలుగు'తేజం

అమరావతి (చైతన్యరథం): ఎండా వానా.. చలీ వడగాలీ.. అతని సంకల్పాన్ని నిరోధించలేకపోయాయి. వారమో, నెలో కాదు.. 226 రోజులపాటు 3132 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర. అతడే ఓ సైన్యమయ్యాడు. పల్లెపల్లెకూ వెళ్లి పార్టీ శ్రేణుల్లో చైతన్య ఊపిర్లూదాడు. ప్రజల మనిషిగా ఎదిగాడు. అతడే.. మహానాయకుడి మనుమడు. దార్శనికుడి సుపుత్రుడు. యువనేత నారా లోకేష్. ఇపుడు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలకు కర్త, కర్మ, క్రియ అతనే. కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా ఆ విభాగం బాధ్యతలు తీసుకుని పార్టీలో తన ప్రస్థానాన్ని విస్తరిస్తున్నాడు లోకేష్. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తనదైన శైలిలో పార్టీ బలోపేతానికి కృషి చేశాడు. ఎమ్మెల్సీగా ఎన్నికై, మంత్రి పదవి చేపట్టి మూడుశాఖలను ప్రగతిపథంలో పరుగులు పెట్టించాడు. ప్రత్యక్ష రాజకీయాల్లో మంగళగిరి నియోజకవర్గంనుంచి 2019లో పోటీ చేసి 5 వేలు పైచిలుకు ఓట్ల తేడాతో ఓడిపోయాడు. తనను ఆదరించలేదని నియోజకవర్గాన్ని వదిలిపోలేదు. ఓడినచోటే గెలవాలనే పట్టుదలతో పడిలేచిన కెరటమయ్యాడు. మంగళగిరి సెగ్మెంట్‌లో ప్రజలకు చేరువై సొంత నిధులతో 29 సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడు. ప్రజల హృదయాలనే కాదు... నియోజకవర్గంలోనూ అత్యధిక మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. 'సమాజమనే దేవాలయంలో ప్రజలే దేవుళ్లు' అన్న తాత వినాదం, విజనున్న నాన్న విధానం పుణికిపుచ్చుకున్న నారా లోకేష్ -తెలుగుదేశం పార్టీని మరో 30 ఏళ్లపాటు తిరుగులేని ప్రజాశక్తిగా నడిపించగల దమ్ము ధైర్యం ఉన్న నేతగా వేనోళ్ల కీర్తిని అందుకుంటున్నాడు.

నారా చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులకు 1983 జనవరి 23న జన్మించాడు లోకేష్ నాన్నది నారావారి పల్లె. అమ్మది నిమ్మకూరు. బాల్యమంతా హైదరాబాద్‌లోనే గడిచింది. భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్, విద్యాశ్రమ్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తిచేశారు. హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియెట్ పూర్తి చేశారు.

అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ఎంబీఏ చేశారు. అమెరికాలో కార్నెగీ మెలన్ వర్సిటీలో బీఎస్సీ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డిగ్రీ పొందారు. హెరిటేజ్ ఫుడ్స్ వైస్ ప్రెసిడెంట్‌గా, హెరిటేజ్ ఫినలీజ్ లిమిటెడ్ నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. వరల్డ్ బ్యాంకు మద్దతుతో వివిధ దేశాల్లో అమలయ్యే కెపాసిటీ బిల్డింగ్ ప్రాజెక్ట్స్, ఈ గవర్నెన్స్, కనెక్టివిటీ సొల్యూషన్స్ అంశాలలో ప్రాజెక్టు మేనేజర్‌గా (2004-2006) పనిచేసిన నారా లోకేష్ స్వదేశానికి చేరుకున్నారు.

2013లో పూర్తిస్థాయి రాజకీయరంగ ప్రవేశంచేసి, 2014 టీడీపీ అధికారంలోకి రావడంలో కీలకపాత్ర వహించారు. 2024లో టీడీపీ కూటమి అధికారంలోకి రావడంలో నారా లోకేష్ పోషించిన పాత్ర ఎనలేనిది. మంగళగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికై 39ఏళ్లుగా అందని నియోజకవర్గంపై టీడీపీ జెండా ఎగురవేశాడు. టీడీపీ సభ్యత్వాల ద్వారా ప్రమాదబీమా, కార్యకర్తల సంక్షేమనిధి ఏర్పాటు చేసిన నారా లోకేష్, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య-వైద్య సేవలు అందిస్తున్నారు. టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరాల ద్వారా 25 వేలమంది యువనాయకుల్ని తయారు చేసిన కార్యక్రమ రూపకర్త కూడా నారా లోకేషే.

2015లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులై 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2018లో ఐటీ-ఎలక్ట్రానిక్స్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 30ఏళ్ల వయస్సులోనే ముఖ్యమైన 3శాఖల మంత్రిగా నారా లోకేష్ చేసిన కృషికి జాతీయ, అంతర్జాతీయ, స్కోచ్ అవార్డులు దక్కాయి. 'ఏ పొలిటికల్' అనే సంస్థ ప్రకటించిన జాబితాలో ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుల్లో మొదటి 20 స్థానాల్లో నిలిచిన ఏకైక భారతీయుడు నాటి ఏపీ మంత్రి నారా లోకేష్. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో వినూత్న ఆలోచనలు, పాలనలో టెక్నాలజీ వినియోగం, ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంపై నారా లోకేష్‌కి సింగపూర్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ.. ఎస్ఆర్ నాథన్ ఫెలోషిప్ ప్రకటించటం విశేషం.

ప్రజల కోసం, రాష్ట్ర ప్రగతి కోసం అహరహం శ్రమిస్తున్న తెలుగుదేశం పార్టీ యువతేజం నారా లోకేష్. స్వచ్ఛరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ అనడం అతిశయోక్తి కాదు. అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన, విద్య, వైద్య, మౌలిక, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై స్పష్టమైన విజన్‌తో ఉన్న నారా లోకేష్.. తాతకుతగ్గ మనవడు, తండ్రినిమించే తనయుడిగా ప్రజల మన్ననలు అందుకుంటున్నాడు.

### రాజకీయ పద్మవ్యూహాన్ని ఛేదించిన సవ్యసాచి

స్టాన్ ఫోర్డులో చదివిన సాఫ్ట్ కుర్రాడు లోకేష్ చుట్టూ ఫ్యాక్షన్ పద్మవ్యూహం పన్నేద్దాం, అభిమన్యుడిలా చుట్టేద్దాం అనుకుంది జగనాసుర ముఠా. కుట్రలు, కుతంత్రాలు, తప్పుడు కేసులు -దాడులకి ఎదురొడ్డి నిలిచిన నారా లోకేష్ అభిమన్యుడు కాదు, అర్జునుడని అర్థం చేసుకోడానికి వైసీపీకి ఎంతోకాలం పట్టలేదు. క్రియాశీల రాజకీయాల్లో లోకేష్ ప్రవేశించిన నుంచీ.. అవినీతి ఆరోపణల్లేవు, ఇతరత్రా కేసులు ఏవీ లేవు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 22 తప్పుడు కేసులు బనాయించారు. హత్యకి గురైన విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళితే కేసు, ట్రాక్టర్ నడిపాడని ఓ కేసు, కోవిడ్ గైడ్‌లైన్స్ ఉల్లంఘించాడని మరో కేసు.. స్టూలు ఎక్కి మాట్లాడాడని ఇంకో కేసు.. ఇలా కేసుల మీద కేసులు బనాయించారు.

యువగళం పాదయాత్ర ఆరంభం నుంచీ అడ్డుకునేందుకు వైసీపీ సర్కారు చేయని ప్రయత్నంలేదు. భద్రత కుదించారు. ఉన్న పోలీసులు మైకు, స్టూలు లాక్కోవడం, మాట్లాడటానికి వీల్లేదని నోటీసులు ఇవ్వడం, కేసులు బనాయించడం చేశారు. మొదట్లోనే సాగనిస్తే పాదయాత్ర.. సాగనివ్వకుంటే దండయాత్ర అంటూ ప్రకటించిన నారా లోకేష్ ముందుకు సాగారు. ఓవైపు తనపై కేసులు, మరోవైపు తండ్రి అక్రమ అరెస్టు, ఇంకోవైపు టీడీపీ నేతలు - కార్యకర్తలపై తప్పుడు కేసులు. బెదిరిపోలేదు లోకేష్. న్యాయపోరాటాన్ని నమ్ము కున్నాడు. ఢిల్లీలో మకాం వేసి న్యాయకోవిదులతో చర్చలు, మరోవైపు కేంద్రంతో అప్పుడే పొత్తు ఎత్తులు ముగించి వచ్చాడు. తాత ధైర్యం, తండ్రి దార్శనికత, మేనమామ దూకుడు కలగలిసిన నారా లోకేష్ జగనాసుర రాజకీయ పద్మవ్యూహాన్ని ఛేదించిన సవ్యసాచి. అభిమన్యుడు అనుకున్న వైసీపీ గ్యాంగుకి అర్జునుడిలా తయారయ్యాడు. టీడీపీ లీడర్లకి ధైర్యం, కేడర్‌కి అండ, పొత్తుల ఎత్తులు, అధికార అహంకారానికి ఎదురొడ్డి పోరాడి అభినవ అర్జునుడిగా రాజకీయ కురుక్షేత్రంలో కూటమిని విజయతీరాలకు చేర్చాడు. తెలుగుదేశం పార్టీని 30 ఏళ్లపాటు నిరంతరంగా నడిపించే రథసారథిగా నిలిచాడు.

# మంగళగిరిపై పసుపు జెండా

**35 ఏళ్ల పార్టీ కలకు ప్రాణం పోసిన లోకేష్**

**1985లో తెదేపాపై ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు విజయం**

అమరావతి (చైతన్య రథం): ఎన్నాళ్లకు - ఎన్నేళ్లకు? మంగళగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు పిలుపు.. 39 ఏళ్ల తరువాత సాధ్యమైంది. మంగళగిరి నియోజకవర్గంపై తెలుగుదేశం జెండా విజయగర్వంతో రెపరెపలాడుతోంది. పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన నారా లోకేష్ భారీ విజయంతో పార్టీ చిరకాల స్వప్నానికి ఊపిర్లూదారు. టీడీపీ ఆవిర్భావం తరువాత 1983, 1985లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు గెలిచారు. అప్పటి నుంచీ మంగళగిరి నియోజకవర్గం పొత్తులతో కొన్నాళ్లు, పట్టుచిక్కక కొన్నాళ్లు అందని నియోజకవర్గమైంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ముందస్తుగా ప్రకటించి.. మంగళగిరి నియోజకవర్గాన్ని కైవసం చేసుకుని నాయకుడు అనిపించుకున్నారు.

టీడీపీ ఆవిర్భావం తరువాత 1983, 1985లో మంగళగిరిలో తెదేపా గెలిచింది. తరువాత 1989లో కాంగ్రెస్ అభ్యర్థి గోలి వీరాంజనేయులు, 1994లో టీడీపీ పొత్తుతో సీపీఎంనుంచి ఎన్ రామమోహనరావు, 1999, 2004లో కాంగ్రెస్ నుంచి మురుగుడు హనుమంతరావు, 2009లో కాంగ్రెస్ అభ్యర్థి కాండ్రు కమల, 2014, 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఆళ్ల రామకృష్ణారెడ్డి విజయం సాధించారు. దీంతో, మంగళగిరి సెగ్మెంట్ టీడీపీకి అందని ద్రాక్ష అయ్యింది. మంగళగిరి నియోజకవర్గంపై తెలుగుదేశం జెండా ఎగురవేయడమే లక్ష్యమంటూ ప్రతినబూని బరిలోకి దిగిన లోకేష్.. అహర్నిశలు కష్టపడి, ప్రజల మనస్సులు గెలుచుకుని నియోజకవర్గంలో విజేతగా నిలిచి సరికొత్త చరిత్ర సృష్టించారు.

కలనేతల యువనేత!

యువనేత నారా లోకేష్‌ని చేనేతలు అక్కున చేర్చుకున్నారు. తమవాడిని చేసుకున్నారు. తమలో ఒకడని భావించారు. చేనేతల సంక్షేమం, మంగళగిరి ప్రజల బాగోగులు చూస్తూ నారా లోకేష్ చేనేతకు కలనేతయ్యాడు. మంగళగిరి చేనేతకు పెట్టింది పేరు. మంగళగిరి నియోజకవర్గంలో అత్యధికంగా చేనేతల జనాభా ఉంది. చేనేతవర్గానికి చెందిన మురుగుడు హనుమంతరావు, కాండ్రు కమలవంటి వారు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా, ఏనాడూ చేనేతల సంక్షేమం కోసం ఆలోచించలేదు. వాళ్ల వ్యక్తిగత ఆస్తులు పెరిగాయి తప్ప మంగళగిరి చేనేతల బతుకుచిత్రం మారలేదు. 2019లో మంగళగిరి నియోజకవర్గంనుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన నారా లోకేష్. నేతన్నకు చేయూత అందిస్తూ వచ్చారు. పేదచేనేతలకు మగ్గాలు ఉచితంగా అందజేశారు. స్త్రీశక్తి పథకం ద్వారా చేనేత మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇప్పించి.. కుట్టు మిషన్లు అందజేసి స్వయం ఉపాధి కల్పించారు. టాటా తనేరియా సహకారంతో మంగళగిరి చేనేత వస్త్రాలకు మంచి ధరలు అందించడంతోపాటు, దేశవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పించేందుకు కృషి చేశారు. తాను ఓడిపోయాడు, తన పార్టీ ప్రతిపక్షంలో ఉంది. తానేం చేయగలనని అనుకోలేదు. చేనేతలను దత్తత తీసుకుంటానని ప్రకటించాడు. మంగళగిరితోపాటు రాష్ట్రంలో చేనేతలను ఆదుకునేందుకు స్పష్టమైన ప్రణాళిక ప్రకటించాడు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీకి మంగళగిరి చేనేతలు నేసిన పట్టువస్త్రాన్ని బహూకరించి మంగళగిరి చేనేతకు దేశవ్యాప్త ప్రచారం కల్పించారు.



# లీడర్.. లోకేష్!

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం మీసం తిప్పాడు నారా లోకేష్. తెలుగుదేశం పార్టీలో 2013 నుంచి క్రియాశీలక పాత్ర పోషిస్తున్న నారా లోకేష్, 2014 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బాధ్యతల్లో ఉన్నా.. పోటీకి దూరంగా ఉండటంతో.. ఎన్నికల వ్యూహాలు, పొత్తుల చర్చలు, లీడర్లమధ్య సమన్వయం, పోల్ మేనేజ్మెంట్, కార్య కర్తలకు నాయకత్వ శిక్షణ ఇప్పించి వారిని భావి నాయకులుగా తీర్చిదిద్దడంలో నారా లోకేష్ కీ రోల్ పోషించారు. 2014లో తెలుగుదేశం పార్టీని అధికా రంలోకి తీసుకురావడంలో యువనేత లోకేష్ చొరవ ప్రధాన కారణం.

2019 ప్రత్యక్ష ఎన్నికల్లో పార్టీ ఓటమి లోకేష్‌ని రాటుదేల్చింది. అపజయం నుంచి గుణపాఠం నేర్చుకున్నారు. ఓడిపోవడమంటే, ఆగి పోవడం కాదు.. మరింత గొప్పగా పనిచేస్తూ విజయాన్ని సొంతం చేసుకోవడమని నిర్ణయించు కున్నారు. పోయినచోటే వెతుక్కోవాలి అన్న నానుడి లాగే ఓడినచోటే గెలవాలనే పట్టుదలతో మంగళగిరి నియోజకవర్గంలో పాగా వేశారు. మరోవైపు 23 సీట్లకే పరిమితమై, అధికార వైసీపీ దాడులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న తెలుగుదేశం పార్టీకి కోటగోడై నిలబడ్డాడు.

కేడర్‌కి కష్టమొస్తే క్షణం ఆలస్యం చేయకుండా సాయమందించే యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. లీడర్లతో మాట్లాడుతూ ధైర్యం నింపా డు. ఒక్క కేసు పెడితే వందకేసులు పెట్టుకోండంటూ సవాల్ విసిరాడు. చట్టాల్ని చుట్టాల్ని చేసుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తల్ని వేధిస్తున్న వారికి రెడ్ బుక్ వార్నింగ్ ఇచ్చి సంచలనం సృష్టించారు. ఎదురైన ప్రతీ సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుని 2024లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయానికి దారులు వేశాడు లోకేష్.



- తెలుగుదేశం మీసం తిప్పిన యువనేత
- 2014, 2024 పార్టీ విజయాలలో కీలక పాత్ర
- 2019లో ఓటమితో రాటుదేలిన చిచ్చరపిడుగు
- చట్టాల్ని ఉల్లంఘించిన వారిపై రెడ్‌బుక్ అస్త్రం

### మంగళగిరికి తొలి యువ ఎమ్మెల్యే

మంగళగిరి నియోజకవర్గం ఏర్పడిన నుంచీ ఇప్పటి వరకూ ఎన్నికైన ఎమ్మెల్యేలలో అతి పిన్న వయస్కుడు నారా లోకేష్. 1952లో ఏర్పడిన మంగళగిరి నియోజకవర్గం నుంచి 11 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 12వ ఎమ్మెల్యేగా ఎన్ని కైన లోకేష్ వయస్సు 41 సంవత్సరాలు. 1952 నుంచి 2024 వరకూ 16 సార్లు ఎన్నికలు జరగ్గా, కొందరు రెండు సార్లు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఈ లెక్కన నారా లోకేష్ తో 12 మంది ఎమ్మెల్యేలుగా పని చేయగా,అత్యంత చిన్నవయస్సు వాడిగా నారా లోకేష్ మరో రికార్డు నెలకొల్పారు.

### కార్యకర్తల పెన్నిధి.. టీడీపీ సంక్షేమనిధి

కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా భావిస్తుంది. వారి సంక్షేమానికి భారత దేశంలోనే ఏ ఒక్క రాజకీయ పార్టీకిలేని కార్యకర్తల సంక్షేమ విభాగాన్ని ఏర్పాటు చేసి.. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నడిపిస్తున్నారు. కార్యకర్తలు.. వారి కుటుంబసభ్యుల విద్య, వైద్యం, వివాహం, ఆర్థిక అవసరాలలో ఆదుకుంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రమాదంలో కార్యకర్తలు చనిపోతే వారి కుటుంబానికి ప్రమాదబీమా అందించి ధీమా కల్పిస్తున్నారు.

టీడీపీ కార్యకర్తల బాగోగులు చూసుకునే బాధ్యత లోకేష్‌కి అప్పగిస్తున్నామని 2014 మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారు. నాటినుంచి నేటివరకూ కార్యకర్తల పెన్నిధిగా వ్యవహరిస్తున్న లోకేష్ సంక్షేమనిధితో ఆదుకుంటున్నారు. ఇప్పటి వరకు 1500 మందికి పైగా కార్యకర్తల పిల్లల చదువులకు సహాయం చేశారు. వివిధ ప్రమాదాల్లో మరణించిన సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల రూపాయలు బీమా అందచేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న అనేక మంది కార్యకర్తలకు వైద్య సహాయం అందించారు. సుమారు 2000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు 5000 మంది కార్యకర్తల కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలిచి ఆర్థిక సహాయం చేశారు.

రూ.100తో సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం కార్యకర్తల సంక్షేమం చూసేందుకు లోకేష్ ఆధ్వర్యంలో టీడీపీ వెల్ఫేర్ వింగ్ అవిశ్రాంతంగా పని చేస్తోంది. ఎన్టీఆర్ మోడల్ స్కూళ్ల ద్వారా ఉచిత విద్య, ఉపకారవేతనాలు, ప్రైవేట్ స్కూళ్లలోనూ ఫీజుల్లో రాయితీలు, చదువు పూర్తయిన వారికి ఉపాధి. ఉద్యోగావకాశాలు సాధించేలా నైపుణ్యశిక్షణ ఇస్తున్నారు. జెండా మోసే కార్యకర్తకు అండగా నిలిచిన యువనాయకుడు నారా లోకేష్‌పై తెలుగుదేశం లీడర్ నుంచి కేడర్ వరకూ అంతా ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. శెహభాష్ లోకేష్ అని కితాబిస్తున్నారు.

### కష్టమొస్తే ఆదుకుంటూ.. సమస్యొస్తే పరిష్కరిస్తూ..

సమస్యలను ప్రభుత్వాలే పరిష్కరించాల్సిన పనిలేదని నిరూపించారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. మంగళగిరి నియోజకవర్గం లో ఐదేళ్లుగా ప్రజలకు ఏకష్ట మొచ్చినా నేనున్నానం టూ భరోసా ఇస్తున్నారు. సమస్య ఏదైనా,పరిష్కారాన్ని చూపుతున్నారు. మంగళగిరి నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ నారా లోకేష్ సాయమో, పలకరింపో, కానుకో అందుతుందంటే ఆశ్చర్యపోనవసరం లేదు. సొంత నిధులు, దాతల సహకారంతో 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు లోకేష్ చేరువయ్యారు. నూతన వధూవరులకు పెళ్లి కానుక, మంగళగిరి, తాడేపల్లిలో అన్న క్యాంటీన్లు, చిరు వ్యాపారులకు టిఫిన్, తోపుడు బండ్లు, స్త్రీ శక్తి పేరుతో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ, సంజీవని ఆరోగ్యకేంద్రాలు /సంజీవని ఆరోగ్యంథం ద్వారా ప్రజలకు ఉచిత వైద్యసేవలు, యువ పేరుతో నిరుద్యోగులకు సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ, జలధార పేరుతో టాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, నారా లోకేష్ క్రీడా ప్రాంగణాల నిర్వహణ, దివ్యాంగు లకు ట్రై సైకిళ్లు, రజకులకు ఇస్త్రీ బండ్లు, లక్ష్మీ నరసింహ స్వర్ణకార సంక్షేమ సంఘం ద్వారా సేవలు, పురోహితులకు, పాస్టర్లకు, ఇమామ్ -మౌజన్‌లకు పండుగ కానుకలు, నియోజకవర్గంలో గ్రావెల్ రోడ్లు, రోడ్ల మరమ్మత్తులు, నాయి బ్రాహ్మణులకు సెలూన్ చైర్లు, కార్మికులకు వెల్డింగ్ మెషీన్లు, కోవిడ్ సమయం లో వైద్య సహాయం, టీడీపీ కార్యకర్తలకు ఆర్థిక సాయం, ఆర్ఎంపీలకు వైద్య సేవ పరికరాలు, వేసవి లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు, క్రీడా టోర్న మెంట్ల నిర్వహణ, యస్సీ వరుని వివాహానికి తాళి బొట్టు, సోదరీమణులకు రాఖీ కానుక, చేనేతలకు రాట్నాల పంపిణీ, నిరుపేదలు మృతి చెందితే వారి కుటుంబాల కు మట్టి ఖర్చులు, ప్రకృతి విపత్తుల సమ యంలో ప్రజలకు నిత్యావసరాల పంపిణీవంటి సహా యాలు ప్రజలకు అందించి నిస్వార్థంగా సేవలు అందించారు లోకేష్. మన రాష్ట్రంలోనే కాదు, మన దేశంలోనే ఒక నియోజకవర్గంలో ఇన్ని సంక్షేమ పథకాలు సొంత నిధులతో అందించిన నేతలు లేరుగాక లేరు.

## నాయుడు కొడుకై..
# జన నాయకుడై...

అమరావతి (చైతన్య రథం): వైసీపీ అరాచకపాలనలో మూగబోయిన జనస్వరాన్ని చైతన్యపరిచి వినిపించేందుకు యువగళం పాదయాత్రని 2023 జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి ఆలయంనుంచి ఆరంభించారు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్. కోట్లాది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతి బింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగింది పాదయాత్ర. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 2,104 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ఇప్పటి వరకూ సాగిన రాజకీయ నేతల పాదయాత్ర లకు విభిన్నమైంది లోకేష్ యువగళం పాదయాత్ర. అడుగులువేసుకుంటూ వెళ్లిపోవడం కాదు,సమస్యలు ప్రత్యక్ష పరిశీలన, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, సత్వర సాయం, మేథోమథనం,అన్నివర్గాల ఆకాంక్షలు తెలుసుకున్న ఓ రాజకీయ యువ పరిశోధకుడు సాగించిన మహా ప్రయాణం ఇది. యువగళం పాదయాత్రలో 70 బహిరంగసభలు, 155 ముఖాముఖి, 8 రచ్చబండ, 12 ప్రత్యేక కార్యక్రమాల్లో లోకేష్ పాల్గొని వివిధ వర్గాలు,ప్రాంతాల సమస్యలను తెలుసుకున్నారు.

- ఐదుకోట్ల మంది గొంతుక వినిపించిన లోకేష్
- పాదయాత్రతో పార్టీకి పూర్వ వైభవం
- 3 ప్రాంతాల ఎమ్మెల్సీలు గెలుపు
- 2024 ఎన్నికల్లో కూటమి విజయంలో కీలకం



ప్రజలు 4,353 వినతిపత్రాలు అందించారు. పాదయాత్రలో 1 కోటి 50 లక్షల మందితో మమేకయ్యారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రతో ప్రజాచైతన్యాన్ని మేల్కొలిపారు. అధికారం అందతో వైసీపీ సాగిస్తున్న అణచివేత, అవినీతి, అరాచక పాలనపై ప్రజలు ప్రశ్నించడం మొదలుపెట్టారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాల్లో 3 పట్టభద్రుల నియోజకవర్గాల్లో టిడిపి మద్దతుతో పోటీచేసిన అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. యువగళం పాదయాత్రతో ప్రజలకు భరోసా, తెలుగుదేశం పార్టీలో నూతనోత్తేజం నింపారు లోకేష్. 2024 ఎన్నికల్లో కూటమి ఘనవిజయానికి యువగళం పాదయాత్ర కూడా దోహదం చేసింది.

### లుక్ క్లాస్..స్పీచ్ ఊర మాస్

కరోనా ఆంక్షలు ముగిశాక చాలా రోజుల తరువాత కనిపించిన నారా లోకేష్ న్యూ లుక్ చూసి టిడిపి నేతలు ఆశ్చర్యపోయారు. లావుగా..సున్నగా షేవ్ చేసిన లోకేష్‌ని చాలా రోజులుగా చూసిన జనం లైటుగా గెడ్డం, సన్నని మీసకట్టు, స్లిమ్ అయి అద్దిరిపోయే లుక్ తో లోకేష్ కనిపించాడు. నారా లోకేష్ ని ట్రోల్ చేసేందుకు వందల కోట్లు వెచ్చించి ఏళ్లుగా టీములను రన్ చేసిన వైసీపీ సర్జరీ చేయించుకున్నాడని పుకార్లు లేపింది. ఫేక్ పోస్టులు వేసింది. టిడిపి లీడర్లు, మీడియా మిత్రులు ఉండబట్టలేక నారా లోకేష్ 2.0 రహస్యం ఏంటని అడిగేశారు. డైట్,వర్కవుట్స్ గురించి వివరించాడు. కరోనా కాలంలో ఇంట్లో ఉంటూ యాప్ వేసుకుని చేసిన వర్కవుట్స్, వాడిన డైట్ వెల్లడించాడు.తూటాల్లాంటి మాటలు, అనర్గళం గా తెలుగు మాట్లాడటం.. స్పీచులో సెటైర్లు పెరిగాయి. మీడియా సమావేశాల్లోనూ సాక్షి, టీవీ9, ఎన్టీవీ వాళ్లు వచ్చారా అని అడగటం.. వచ్చారని చెబితే పిలిచి మరీ-ఏం మిత్రమా ఏమైనా ప్రశ్నలు ఉన్నాయా? మీ వాడిలా నేను పారిపోను-అంటూ ర్యాగింగ్ కూడా ఆరంభించాడు లోకేష్. బొద్దుగా ఉన్నారని విమర్శలు వస్తే, వాటిని పాజిటివ్ గా తీసుకుని వర్కవుట్స్ తో ముద్దుగా మారిపోయాడు. మాట్లాడేటప్పుడు తడబడుతున్నారని ట్రోల్ చేస్తే.. యెస్ నా చదువు మొత్తం ఇంగ్లీషు మీడియంలోనే సాగింది, తెలుగులో మాట్లాడేటప్పుడు ఒక పదం అటు ఇటు అవ్వొచ్చంటూనే...అనర్గళంగా తెలుగు మాట్లాడుతున్న లోకేష్ ని చూసి ఆశ్చర్యపోవడం వైసీపీ పేటీఎం బ్యాచుల వంతయ్యింది. శిలా తానే, శిల్పి తానే అయి అద్భుత శిల్పంగా తనను తాను మార్చుకున్న నారా లోకేష్ లుక్ క్లాస్, స్పీచ్ ఊర మాస్ అంటున్నారు జనాలు.

# మోదీ మెచ్చిన యువనేత



- ప్రధాని సభల సక్సెస్‌తో లోకేష్‌పై మోదీ ప్రశంసలు
- ప్రధాని మోదీ పక్కనే టీడీపీ యువనేత లోకేష్‌కి స్థానం
- అమిత్ షాతో భేటీ... ఏపీలో వైసీపీ అరాచకాల వివరణ

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శిగా నారా లోకేష్ టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సంక్షోభ సమయంలో తన నాయకత్వ పటిమను ప్రదర్శించి కేంద్ర పెద్దలతో శెహభాష్ అనిపించుకున్నారు. టీడీపీ, జనసేన అలయెన్స్ కుదర్చడం.. అనంతరం ఢిల్లీవెళ్లి కేంద్ర హెూంశాఖామంత్రి అమిత్ షాతో భేటీ అవ్వడం వెనుక లోకేష్ రాజనీతిజ్ఞత బయటపడింది. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడ్డాక.. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి లోకేష్ సభలలో పాల్గొన్నారు. ఏపీలో పరిస్థితులను ప్రధాని మోదీకి వివరించారు. ప్రధాని పాల్గొన్న సభలు విజయవంతం కావడానికి తెరవెనుక కీలకంగా వ్యవహరించిన నారా లోకేష్‌ని నరేంద్ర మోదీ అభినందించారు. వేదికపై తన పక్కనే నారా లోకేష్‌కి స్థానమిచ్చారు. ప్రధానికి స్వాగతం పలికేటప్పుడు తన మంగళగిరి నియోజకవర్గం గొప్పతనాన్ని, బీసీలైన పద్మశాలీయుల కృషి - సృజనాత్మక కళను మోదీ దృష్టికి తీసుకెళ్లడంలో గొప్ప పరిణతి ప్రదర్శించారు నారా లోకేష్. దేశ ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలు, సభలు విజయవంతం చేయడంతో దేశవ్యాప్తంగా లోకేష్ పేరు మార్మోగింది. తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు పోటీచేసిన పార్లమెంటు స్థానం పరిధిలో తెలుగువారున్న ప్రాంతాల్లో నారా లోకేష్‌ని ప్రత్యేకంగా ఎన్నికల ప్రచారానికి బీజేపీ తీసుకెళ్లడం లోకేష్‌పట్ల వారికున్న నమ్మకానికి నిదర్శనం.


### దేవుడిచ్చిన అన్నయ్య పవన్ కళ్యాణ్

ఉరుముకి మెరుపు తోడైతే ప్రళయగర్జనలే. ఇరుపార్టీలకు చెందిన ఇద్దరు యువ అగ్రనేతలు చేయి కలిపితే అది జన ప్రభంజనమే అవుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని అక్రమకేసులో అరెస్టు చేయించింది వైసీపీ సర్కారు. యువగళం పాదయాత్రలో ఉన్న తనయుడు నారా లోకేష్ తన తండ్రి వద్దకు వెళ్లకుండా అడ్డుకున్నారు. సమాచారం తెలుసుకున్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హుటాహుటిన ఏపీకి తరలివచ్చారు. పవన్ కళ్యాణ్‌ని అష్టదిగ్బంధనం చేశారు పోలీసులు. చంద్రబాబు అక్రమ అరెస్టుని ఖండిస్తూ, నారా లోకేష్ న్యాయపోరాటానికి తాను అండగా నిలుస్తున్నట్టు ప్రకటించారు పవన్. చంద్రబాబు జైలు నుంచి బయటకొచ్చేవరకూ మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ తనకు దేవుడిచ్చిన అన్నయ్య అని నారా లోకేష్ ప్రస్తావించడం గమనార్హం. వైకాపా అరాచక పాలన అంతమే తన పంతమని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని మాటిచ్చిన జనసేనాని, రాష్ట్ర దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని బీజేపీతోనూ పొత్తు కుదిర్చారు. పవన్, లోకేష్‌లు ఇద్దరూ ఇరుపార్టీల అగ్రనేతలుగా కాకుండా... కుటుంబమనే రాష్ట్రంని కాపాడుకోవడానికి ఎన్ని త్యాగాలకైనా, ఎంతటి పోరాటానికైనా రెడీ అంటూ రంగంలోకి దిగిన సొంత అన్నదమ్ముల్లాగే పనిచేశారు. అభ్యర్థుల ఎంపికలోనూ, సభల నిర్వహణలోనూ, మేనిఫెస్టో ప్రకటనలోనూ ఉమ్మడి కార్యాచరణ స్పష్టంగా కనపడింది. యువనేతల మధ్య సమన్వయం..పరస్పర గౌరవ భావం, సోదరబంధం రాష్ట్రానికి మంచి రోజులు తెచ్చాయి.



# నాడు అలా.. నేడు ఎలా?

## - చంద్రబాబువైపు దేశం చూపు



అమరావతి (చైతన్య రథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మళ్లీ కేంద్రంలో కీలక పాత్ర పోషించవచ్చన్న చర్చ ఏపీ రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. తాజాగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు.. లోక్‌సభ స్థానాల్లో సైతం టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభంజనం సృష్టించింది. ఈ నేపథ్యంలో హస్తిన రాజకీయ పరిణామాల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పాత్ర కీలకం కానుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గతంలోనూ ఎన్డీయేలో టీడీపీ కీలక భాగస్వామ్య పక్షంగా వ్యవహరించింది. దేశ ప్రధానులుగా వాజపేయ్, హెచ్‌డి దేవగౌడ, ఐకే గుజ్రాల్‌ను ఎంపిక చేయడంలో ఎన్డీయే కన్వీనర్‌గా చంద్రబాబు అత్యంత కీలకంగా వ్యవహరించడం తెలిసిందే. ఆ సమయంలో ఏపీ సీఎంగావున్న నారా చంద్రబాబు నాయుడుకు... ప్రధాని పీఠం అధిష్టించే అవకాశం వెతుక్కుంటూ వచ్చిందని.. కానీ స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారమైతే చాలని ఆయన సున్నితంగా తిరస్కరించిన అంశాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక ఎన్డీయే తరపున రాష్ట్రపతిగా భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాంను ఎంపిక చేయడంలో చంద్రబాబు తన మార్క్ రాజకీయాన్ని ప్రదర్శించారు. అయితే ఏపీజే అబ్దుల్ కలాం.. రాజకీయాలకు అతీతమైన వ్యక్తి. అలాంటి వ్యక్తిని రాష్ట్రపతిగా తెరపైకి తీసుకొచ్చి గెలిపించిన ఒకే ఒక్కడు చంద్రబాబు నాయుడు అంటున్నారు. ఇక అమలాపురం ఎంపీ, టీడీపీ నాయకుడు జీఎంసీ బాలయోగిని లోక్‌సభ స్పీకర్ అభ్యర్థిగా ఖరారు చేయడంలో సైతం చంద్రబాబు క్రియాశీలకంగా వ్యవహరించారు. అయితే తాజాగా జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఆంధ్రప్రదేశ్‌లో కొలువు తీరింది. దీంతో భవిష్యత్తులో చంద్రబాబు సేవలను కేంద్రంలో ఏర్పాటు కానున్న ప్రభుత్వం ఉపయోగించు కుంటుందనడంలో ఎటువంటి సందేహం లేదని ఆంధ్రప్రదేశ్ లోని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

### నేడు ఢిల్లీకి చంద్రబాబు

ఆంధ్రరాష్ట్రంలో కూటమి విజయం అంబరాన్నంటింది. తెదేపా అధినేత చంద్రబాబు తన కుప్పం నియోజక వర్గం నుంచి భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, వైకాపా అభ్యర్థి కెఆర్‌కె భరత్‌పై 47 వేల ఓట్లతో విజయం సాధించారు. వైసీపీని పది అసెంబ్లీ స్థానాలకు పరిమితం చేస్తూ..కూటమి పక్షాలైన తెలుగు దేశం, జనసేనలు అప్రతిహత విజయం సాధించాయి. క్రమంలో బుధవారం చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నట్టు సమాచారం. బుధవారం ఢిల్లీలో జరగనున్న ఎన్డీయే కూటమి సమావేశంలో చంద్రబాబు పాల్గొననున్నారు.

## అరాచక పాలనకు ముగింపు: అచ్చెన్నాయుడు

- ప్రజలచే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది
- ప్రజలు ఎప్పుడూ విజ్ఞతతో ఆలోచిస్తారు
- సమయానికి అనుగుణంగా వ్యవహరిస్తారు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఐదేళ్లుగా సాగిన అరాచక పాలనకు ప్రజలు ముగింపు పలికారని టీడీపీ అధినేత కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా జగన్‌రెడ్డి సృష్టించిన అరాచకానికి ఈ రోజు వచ్చిన ఫలితాలే నిదర్శనం అన్నారు. జగన్ ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో వైసీపీకి వచ్చిన ఓట్లను బట్టే తెలుస్తోందన్నారు. ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డారో ఈ రోజు కూటమికి వచ్చిన అఖండ విజయమే చెబుతోంది. రౌడీలతో, గూండాలతో పాలన సాగించి.. పేద ప్రజలను ఆర్థికంగా, మానసికంగా ఎంత ఇబ్బంది పెట్టారనేది ఎన్నికల ఫలితాలు స్పష్టంగా చెబుతున్నాయి. అది చేశాం, ఇది చేశామని చెప్పుకుంటూ పేపర్లో బూటకపు ప్రకటనలు ఇస్తే సరిపోదు.. క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును కూడా ప్రజలు గమనిస్తారు. వాలంటరు వ్యవస్థను పెట్టి అరాచకాలు చేశారు. దీని ప్రతిఫలమే ఈ రోజు ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవం. అరాచక పాలనకు స్వస్తి పలికి ప్రజలచే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

మీ నాయకత్వ పటిమకు

## ఈ విజయం నిదర్శనం

**చంద్రబాబుకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు**



రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించటం పట్ల టీడీపీ అధినేత చంద్రబాబుకు మెగాస్టార్ చిరంజీవి శు భాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు. ప్రియమైన చంద్రబాబుకి... చరిత్రలో అరుదైన విజయాన్ని అందుకున్న మీకు ముందుగా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ మహత్తర విజయం... మీ మీద ప్రజలకు ఉన్న నమ్మకానికి, మీ నాయకత్వ పటిమకు, రాష్ట్రానికి గత వైభవం తిరిగి తీసుకురాగలిగిన మీ దక్షతకు నిదర్శనం. రాజకీయ దురంధరులైన మీ మీద, పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీ మీద ప్రజలు కనబర్చిన విశ్వాసాన్ని సంపూ ర్ణంగా నిలబెట్టుకుంటారని భావిస్తున్నాను. రాజ ధాని లేని, గాయపడిన రాష్ట్రాన్ని తిరిగి గాడినపెట్టి నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నానని చిరంజీవి తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఇది ప్రజావిజయం.. ప్రజలకే అంకితం



అమరావతి (చైతన్య రథం): ఇది ప్రజావిజయం. 91,413 ఓట్ల మెజారిటీ ఇచ్చిన ప్రజలకే ఈ విజయం అంకితం. గెలుపు నా బాధ్యతని మరింత పెంచింది. అంతా కలిసి మంగళగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందాం. ఘనవిజయం అందించిన మంగళగిరి నియోజకవర్గ ప్రజలు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, మంగళగిరి కార్యాలయ సిబ్బంది, మీడియా మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. మంగళగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని, ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటామని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై చర్యలు ఉంటాయని అంటూనే, కక్ష సాధింపులు, వేధింపులులాంటివి మాకు తెలియదన్నారు. ఆస్తుల ధ్వంసమనేది మాకు తెలియదు. వ్యక్తిగతంగా దొంగ కేసులు పెట్టి జైలుకు పంపించేది ఉండదు. తప్పు చేయని వారిపై కక్ష సాధింపులు ఏమీ ఉండవని లోకేష్ వ్యాఖ్యానించారు. విభజన చట్టంమేరకు ఏపీకి రావాల్సిన వాటి గురించి అడుగుతామని అంటూనే, ప్రభుత్వంలో నా పాత్ర ఏమిటన్నది చంద్రబాబు నిర్ణయిస్తారని లోకేష్ స్పష్టం చేశారు. ఒకటే రాజధాని అమరావతి అని, 3 పార్టీల నేతలు దీనికి కట్టుబడి ఉన్నామన్నారు. మూడు పార్టీలు కలిసి సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటామని, అన్ని జిల్లాలనూ సమగ్రంగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులు మేం చేయబోమని అంటూనే, దారి తప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టడమే ఇప్పుడు తమపైవున్న గురుతర బాధ్యతగా లోకేష్ స్పష్టం చేశారు.

## ప్రధాని మోదీకి చంద్రబాబు అభినందనలు



ఏపీలో కూటమి విజయానికి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీకి టీడీపీ అధినేత చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. ఎన్డీఏకు ఏపీ ప్రజల తరపున శభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ విజయం కూటమిపై ప్రజల నమ్మకానికి ప్రతిబింబమని ఎక్స్‌లో చంద్రబాబు పేర్కొన్నారు.



ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడికి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగుదేశం పార్టీ రాజకీయ కార్యదర్శి టీడీ జనార్దన్.

## జనసేన విజయం 100 శాతం

**21 చోట్ల పోటీ.. అన్ని చోట్లా గెలుపు**



అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీ సరికొత్త రికార్డు నమోదు చేసింది. పోటీ చేసిన అన్నిచోట్లా ఆ పార్టీ విజయం సాధించింది. పదేళ్ల రాజకీయ ప్రయాణంలో సరికొత్త ఘనతను తన ఖాతాలో వేసుకుంది. గత ఎన్నికల్లో కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం గెలుపొందిన ఆ పార్టీ.. ఈసారి ఏకంగా పోటీ చేసిన 21 స్థానాల్లోనూ విజయం సాధించింది. తోక పార్టీ అంటూ విమర్శలు చేసిన వారికి ఈ విజయంతో గట్టి బదులిచ్చింది.

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదంటూ మొదటినుంచీ చెప్తూ వచ్చిన జనసేనాని పవన్‌కల్యాణ్ కీలక సమయంలో టీడీపీతో పొత్తు ప్రకటించారు. సీట్ల సర్దుబాటు సమయంలో ఆయన 24 స్థానాల్లో పోటీ చేస్తామని తొలుత ప్రకటించారు. తర్వాత మూడు స్థానాలు మిత్రపక్షమైన బీజేపీకి విడిచిపెట్టారు. దీంతో కొందరు 'సీనియర్' నేతలు పవన్‌కు ఉచిత సలహాలు ఇచ్చారు. ఆయనకు లేఖాస్త్రాలు సంధించారు. కానీ వారి 'పల్లకి మోతలకు ఎక్కడా పవన్ కల్యాణ్ తలొగ్గలేదు. వారికి సమాధానం కూడా ఇవ్వలేదు. తన పని తాను చేసుకుంటూ పోయారు. 21 స్థానాలకు పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అందరినీ ఒంటిచేత్తో గెలిపించుకోగలిగారు.

### 98 శాతం కాదు.. 100 శాతం

గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులనే బరిలో నిలుపుతున్నాం. ఎక్కువ సీట్లు తీసుకుని ప్రయోగాలు చేసే బదులు, తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర భవిష్యత్ కోసం ముందుకెళ్లాలని నిర్ణయించాం. 98 శాతం స్ట్రైక్ రేటు ఉండేలా అభ్యర్థులను ఎంపిక చేశాం. 60, 70 స్థానాలు తీసుకోవాల్సిందని కొందరు అంటున్నారు.

గత ఎన్నికల్లో కనీసం 10 స్థానాలు గెలిచి ఉంటే ఇప్పుడు ఎక్కువ స్థానాలు అడిగేందుకు అవకాశం ఉండేదని ఎన్నికల ముందు పవన్ కల్యాణ్ ఓ సందర్భంలో చెప్పారు. ఎలాంటి పొరపొచ్చాలు వచ్చినా అవన్నీ దాటుకుని టీడీపీ- జనసేన గెలుపునకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆయన చెప్పినట్లే ఆ పార్టీ అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించారు.

### టీడీపీ, బీజేపీ జోరు

ఈసారి జనసేన, బీజేపీతో కలిసి బరిలోకి దిగిన తెలుగుదేశం పార్టీ కూడా సంచలన విజయాన్ని నమోదు చేసింది. 2014 ఎన్నికల్లో 102 స్థానాల్లో గెలుపొందిన ఆ పార్టీ గత ఎన్నికల్లో కేవలం 23 స్థానాలకే పరిమితమైంది.

ఈ సారి 144 స్థానాల్లో పోటీ చేసిన ఆ పార్టీ 135 స్థానాల్లో విజయం సాధించింది. అటు బీజేపీ కూడా 10 స్థానాల్లో పోటీ చేసి, 8 చోట్ల విజయం సాధించింది. అదే సమయంలో 'వై నాట్ 175' అంటూ గొప్పలకు పోయిన వైసీపీ 11 సీట్లకే పరిమితమయింది.

# ఓట్ల వెల్లువతో కూటమిని ఆశీర్వదించిచారు

**రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు**

అమరావతి(చైతన్యరథం): ఎన్డీఏ కూటమికి అఖండ విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు టీడీపీ అధినేత చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఓట్ల వెల్లువతో కూటమిని ఆశీర్వదించారని ధన్యవాదాలు చెప్పారు. రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఎక్స్‌లో చంద్రబాబు ఒక సందేశం పోస్ట్ చేశారు. ఏపీ గెలిచింది. ఏపీ ప్రజలు గెలిచారు. ఇవాళ నా హృదయం కృతజ్ఞతాభావంతో ఉప్పొంగుతోంది. ఓట్ల వెల్లువతో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఆశీర్వదించిన మన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మన రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ఐక్యంగా పోరాడి చేసి గెలిచాం. దెబ్బతిన్న రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకునేందుకు కలిసికట్టుగా కృషి చేస్తాం. ఈ సందర్భంగా ఏపీ భవిష్యత్తుకు కట్టుబడి ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఏపీలో మా కూటమి భారీ విజయం సాధించిన నేపథ్యంలో



జనసేనాని పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలను అభినందిస్తున్నాను. మా కూటమి కార్యకర్తలు, నేతల కఠోర శ్రమ, అంకితభావం ఫలితంగా ఈ చారిత్రాత్మక విజయం సాకారమైంది. చివరి ఓటు కూడా పడే వరకు వాళ్లు తెగించి పోరాడిన తీరు అద్భుతం. ఈ సందర్భంగా మా కూటమి నేతలకు, కార్యకర్తలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

### ఇది చెడుపై మంచి సాధించిన విజయం: నారా లోకేశ్



ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి తిరుగులేని విజయం సాధించడం పట్ల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. ఈ విజయం ఎంతో ప్రత్యేకం అని ఎక్స్‌లో అభివర్ణించారు. ఈ విజయం... చెడుపై మంచి, అబద్ధాలపై నిజాలు, అధర్మంపై ధర్మం, దుర్మార్గంపై మంచితనం, అవినీతిపై నీతి, విధ్వంసంపై అభివృద్ధి సాధించిన విజయం. ఇది ఏపీ ప్రజలకు, అవినీతి పాలనతో రాష్ట్రాన్ని ఛిన్నాభిన్నం చేసిన పాలకులకు మధ్య జరిగిన యుద్ధం. చివరికి మనమే గెలిచామని లోకేష్ ట్వీట్ చేశారు.

## 91,447 ఓట్ల మెజారిటీతో చరిత్ర తిరగరాసిన లోకేష్

- రాష్ట్రంలోనే మూడో అత్యధిక మెజారిటీ
- 72 ఏళ్ల మంగళగిరి నియోజకవర్గ చరిత్రలో రికార్డ్

మంగళగిరి నియోజకవర్గ 72 ఏళ్ల ఎన్నికల చరిత్రలో తిరుగులేని మెజారిటీ సాధించి విజేతగా నారా లోకేష్ నిలిచి రికార్డు నెలకొల్పారు. 91,447 ఓట్ల మెజారిటీతో చరిత్రని తిరగరాశారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం మీద ఇది మూడో అత్యధిక మెజారిటీ కావటం విశేషం. అదే విధంగా 1952లో మంగళగిరి నియోజకవర్గానికి జరిగిన తొలి ఎన్నిక నుంచి 2024 సంవత్సరం వరకూ పోటీ చేసిన అభ్యర్థుల్లో అత్యధిక మెజారిటీ రికార్డు లోకేష్ సాధించారు. అప్పటి మదరాసు రాష్ట్రంలో భాగమైన మంగళగిరి నియోజకవర్గంలో 1952లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థిగా పోటీ చేసిన డి లక్ష్మయ్య 17,265 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇదే ఇప్పటివరకూ మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీ. 2024 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన నారా లోకేష్ మొత్తం 1,67,710 ఓట్లు సాధించి తన ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి మురుగుడు లావణ్యపై 91,447 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం



సాధించారు. మంగళగిరి నియోజకవర్గం 72 ఏళ్ల రికార్డుని అధిగమించిన నారా లోకేష్ సరికొత్త ట్రెండ్ సృష్టించారు.

# జిల్లాలకు జిల్లాలు ఊడ్చేసిన కూటమి

- 8 ఉమ్మడి జిల్లాల్లో క్లీన్‌స్వీప్
- వైసీపీ అడ్రస్ గల్లంతు

అమరావతి(చైతన్యరథం): ఏపీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి అదరగొట్టింది. మొత్తం 13 ఉమ్మడి జిల్లాలకుగానూ 8 జిల్లాల్లో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ ఎనిమిది జిల్లాల్లో 110 సీట్లు ఉండగా.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మొత్తం సీట్లలో విజయం సాధించింది. ఉమ్మడి విశాఖ,ప్రకాశం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలోని మొత్తం 10 స్థానాల్లో మాత్రమే వైసీపీ విజయంసాధించింది. విశాఖలో 2, ప్రకాశంలో ఒకటి, కడప జిల్లాలో మూడు, కర్నూలు జిల్లాలో 2, చిత్తూరు జిల్లాలో 2 నియోజకవర్గాల్లో మాత్రమే వైసీపీ విజయం సాధించింది. ఈఐదు జిల్లాల పరిధిలోని 65 నియోజకవర్గాలకు కేవలం 11 చోట్ల మాత్రమే వైసీపీ విజయం సాధించింది. మిగతా 54 నియోజకవర్గాల్లో టీడీపీ కూటమి విజయం సాధించింది.

### క్లీన్‌స్వీప్ జిల్లాలు

శ్రీకాకుళం జిల్లాలో పది నియోజకవర్గాలకు 8 నియోజకవర్గాల్లో టీడీపీ పోటీచేయగా అన్ని స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ, జనసేన చెరో స్థానంలో పోటీచేయగా.. ఆ రెండు చోట్ల బీజేపీ, జనసేన అభ్యర్థులు విజయం సాధించారు.

విజయనగరం జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 8 స్థానాల్లో జనసేన ఒక చోట విజయం సాధించాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 13, జనసేన ఐదు, బీజేపీ ఒక స్థానంలో విజయం సాధించాయి.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 9, జనసేన 6 స్థానాల్లో పోటీచేయగా.. ఆ రెండు పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో గెలుపొందారు.

ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ 2, జనసేన ఒక స్థానంలో పోటీచేయగా.. ఆ మూడు పార్టీలు అన్ని స్థానాల్లో విజయం సాధించాయి.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో మొత్తం 17 నియోజకవర్గాలు ఉండగా టీడీపీ 16, జనసేన ఒక నియోజకవర్గంలో పోటీచేయగా.. అన్ని స్థానాల్లో గెలుపొందాయి.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 నియోజకవర్గాలు ఉండగా.. టీడీపీ 13, బీజేపీ ఒకచోట విజయం సాధించాయి.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 10 నియోజకవర్గాలు ఉండగా.. అన్ని చోట్ల టీడీపీ అభ్యర్థులు గెలుపొందారు.

### వైసీపీ గెలిచిన స్థానాలు..

ఉమ్మడి విశాఖలోని అరకు, పాడేరులో వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, దర్శి, ఉమ్మడి కడప జిల్లాలో బద్వేలు, రాజంపేట, పులివెందుల, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని మంత్రాలయం, ఆలేరు నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపొందింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తంబళపల్లె, పుంగనూరులో మాత్రమే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు.

**ఏ జిల్లాలో ఎవరికెన్ని**

| జిల్లాల | తెదేపా+ | వైకాపా |
|---|---|---|
| కృష్ణా | 16 | - |
| గుంటూరు | 17 | - |
| తూర్పు గోదావరి | 19 | - |
| పశ్చిమ గోదావరి | 15 | - |
| విశాఖపట్నం | 13 | 2 |
| విజయనగరం | 9 | - |
| శ్రీకాకుళం | 10 | - |
| చిత్తూరు | 12 | 2 |
| కడప | 7 | 3 |
| అనంతపురం | 14 | - |
| కర్నూలు | 12 | 2 |
| నెల్లూరు | 10 | - |
| ప్రకాశం | 10 | 2 |

## పతనం జారుడుబల్ల మీద వేగంగా..

# పాతాళానికి వైసీపీ!



## సకల జనుల తిరస్కారంతో దారుణ పరాభవం

అమరావతి(చైతన్యరథం): జగన్‌రెడ్డి పార్టీని మళ్లీ లేవకుండా భూస్థాపితం చేస్తే తప్ప రాష్ట్రానికి భవిష్యత్ ఉండదన్నంత కసిగా ఓటేసిన జనం వైసీపీ పునాదులు కదిలిపోయేలా తీర్పు ఇచ్చారు. వై నాట్ 175 అంటూ బీరాలు పలికిన వైసీపీ అధినేత జగన్‌కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు. పార్టీ మళ్లీ నిలబడుతుందనే నమ్మకం లేకుండా కూసాలు కదిలిపోయేలా ఓడించారు. అతి కష్టం మీద ఆ పార్టీ 10 సీట్లలో మాత్రమే గెలవగలిగింది. 151 స్థానాల నుంచి 10 సీట్లకు పడిపోవటం అంటే పతనం అనే జారుడుబల్ల మీద ఎంత వేగంగా వైసీపీ కిందకు దిగజారిపోయిందో అర్థమవుతోంది. పొత్తులో భాగంగా 144 స్థానాల్లో పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ 136 స్థానాల్లో గెలిచింది. జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ గెలుపొందగా, బీజేపీ 10 చోట్ల పోటీచేసి 8 స్థానాల్లో గెలుపొందింది. గత 20 ఏళ్లుగా గెలవని అనేక స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించగా, వైసీపీ అభ్యర్థులు గెలిచిన చోట్ల కూడా స్వల్ప ఆధిక్యతలే వచ్చాయి. కౌంటింగ్‌లో మొదటి రెండు రౌండ్ల నుంచే వైసీపీ అభ్యర్థులు కౌంటింగ్ సెంటర్ల నుంచి పారిపోవడం ప్రారంభించారు. కూటమి ఆధిక్యతలు ఆ స్థాయిలో ఉన్నాయి. ప్రతీ రౌండ్‌లోనూ ప్రతి అభ్యర్థికి వెయ్యికి పైగా మెజార్టీలు వచ్చాయి. శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ అసలు వైసీపీ అభ్యర్థులు పోటీ కూడా ఇవ్వలేకపోయారు. యాభై వేల మెజార్టీలు వచ్చిన నియోజకవర్గాలు లెక్కలేనన్ని ఉన్నాయి. కౌంటింగ్ మొదలయిన కాసేపటికే వైసీపీ షాక్ లోకి వెళ్లిపోయింది. తమపై అంత వ్యతిరేకత ఉందా అని అర్థం అయ్యే సరికి ఇందరూ ఇంటి దారి పట్టారు. గత ఎన్నికల్లో వైసీపీ ఎంత భారీ విజయాన్ని సాధించిందో.. ఈ సారి అంత కంటే ఎక్కువగా ఘోర పరాజయం పాయింది. ఎక్కడా కూడా గట్టిపోటీ ఇచ్చే పరిస్థితి కనిపించకపోవడంతో అభ్యర్థులు డీలా పడిపోయారు. మూడు రౌండ్ల తర్వాత వరుసగా కౌంటింగ్ సెంటర్ల నుంచి వెళ్లిపోయారు. కౌంటింగ్ ఏజెంట్లు కూడా తర్వాత వెళ్లిపోవడంతో .. వైసీపీ తరపున ఓట్ల లెక్కింపును కూడా పర్యవేక్షించేవారు లేకపోయారు. కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో అడ్డగోలుగా అక్రమాలు చేసి టీడీపీని ఓడించిన తర్వాత, జగన్మోహన్ రెడ్డి చూపించిన అతిశయం అంతా ఇంతా కాదు. అసెంబ్లీలో చంద్రబాబు మొహం ఎలా చూపిస్తారని సెటైర్లు వేశారు. నానా మాటలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వై నాట్ కుప్పం అంటూ.. కుప్పంలోనూ చంద్రబాబును ఓడిస్తామని సవాల్ చేశారు. వందల కోట్లు ఖర్చు పెట్టారు. కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఎవరికీ మొహం చూపించలేని పరిస్థితికి వచ్చారు. ఎందుకంటే.. కనీస ఓట్లు, సీట్లు కూడా సాధించలేకపోయారు.గత ఎన్నికల్లో టీడీపీకి 23 సీట్లు మాత్రమే వచ్చాయి. ఇప్పుడు అందులో సగం సీట్లను కూడా వైసీపీ సాధించలేకపోకపోయింది. కేబినెట్ లో ఉన్న మంత్రులంతా ఘోరంగా ఓడిపోయారు. అలా ఇలా కాదు..కనీస పోటీ ఇవ్వలేనంత ఘోరంగా ఓడిపోయారు. వారందరి ఓటమికి జగన్ రెడ్డే కారణం. వారందరికీ ఆయన సమాధానం చెప్పుకోవాల్సిందే. జగన్‌రెడ్డే తమ వెనుక ఉంటారని వారంతా రెచ్చిపోయారు. ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించారు. దీనికి పర్యవసానాలను అనుభవించాల్సి ఉంటుంది. రాజకీయాలను వ్యక్తిగత కక్షల స్థాయికి తీసుకుపోయిన జగన్ రెడ్డి.. తన గొయ్యి తాను తవ్వుకున్నారు. రాజకీయాల్లో విజయం ప్రజల మీద ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని మర్చిపోయారు.

### నిజంగానే దేశం ఆశ్చర్యపోయింది!

జూన్ 4న ఏపీ శాసనసభ, లోక్‌సభ ఎన్నికల ఫలితాలను చూసి యావత్ దేశం ఆశ్చర్యపోతుందని జగన్ ఎందుకన్నారో కానీ అది నిజమేనని ఇప్పటివరకు వెలువడిన ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఎన్నికల్లో శాసనసభలో మొత్తం 175 స్థానాలకు 151 సీట్ల భారీ మెజార్టీతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, తరువాతి ఎన్నికల్లో కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కించుకోలేనంత దారుణంగా ఓడిపోవటం చూస్తే దేశ ప్రజలు ఆశ్చర్యపోకుండా ఉంటారా? జగన్ తన ఓటమిని కూడా ఇంత దూరదృష్టితో చూసి చెప్పడం చాలా గొప్ప విషయమే కదా? ఈ ఎన్నికలలో పెత్తందారులకు, పేద ప్రజలకు మధ్య పోటీ అని జగన్ చెప్పుకున్నారు. నా సంక్షేమ పథకాలతో మీకు మేలు జరిగిందని భావిస్తేనే ఓట్లు వేయండని నొక్కి చెప్పారు. అంటే ఈ ఎన్నికలను 5 ఏళ్ళ తన పాలనకు రిఫరెండంగా భావించి ఓట్లు వేయమని కోరినట్లు భావించవచ్చు. మరోపక్క చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్.. జగన్మోహన్ రెడ్డి రాక్షసపాలన నుంచి విముక్తి కోసం, అమరావతి కోసం, అభివృద్ధి కోసం తమ కూటమికి ఓట్లు వేయండని ప్రజలను అడిగారు. అంటే కేవలం సంక్షేమ పథకాలే కావాలా? అభివృద్ధితో కూడిన సంక్షేమం కావాలా.. అనే రెండు భిన్నమైన విధానాలతో వారు ప్రజలను ఓట్లు అడిగిన్నట్లు స్పష్టమవుతోంది. ఫలితాలను బట్టి చూస్తే జగన్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఓట్లు వేశారని అర్థమవుతోంది. రాష్ట్ర ప్రజలు జగన్ దిగిపోవాలని ఎంత గట్టిగా కోరుకున్నారనేదానికి కూటమి సాధించిన భారీ విజయం, అభ్యర్థులకు వచ్చిన అత్యధిక ఆధిక్యతలే నిదర్శనం. జగన్ చెప్పినట్లు దేశప్రజలు మాత్రమే కాదు వైసీపీ నేతలందరూ కూడా ఈ ఫలితాలు చూసి షాక్ అయ్యారు. ఫలితంగా 2019లో టీడీపీకి వచ్చిన 23 స్థానాలను కూడా వైసీపీ దక్కించుకోలేకపోయింది. జగన్ మోసకారి సంక్షేమాన్ని వ్యతిరేకించిన ప్రజలు వైసీపీని గంపగుత్తగా వ్యతిరేకించి, కూటమికి ఏకపక్షంగా ఓటేశారు. ఐదేళ్లలోనే ఇంత ప్రజావ్యతిరేకత మూటగట్టుకుని, వైసీపీ దారుణంగా ఓడిపోవటం స్వయంకృతంగానే చెప్పుకోవాలి. అప్పులు తెచ్చి అమలు చేసిన సంక్షేమం కన్నా.. రాజధాని, అభివృద్ధి దిశగానే ప్రజలు తీర్పు చెప్పారని భావించాలి.

---

## సబ్ కా సాథ్.. సబ్కా వికాస్..

- హ్యాట్రిక్ గెలుపును అందించిన నినాదం
- బాబు నేతృత్వంలో ఏపీలో అద్భుత గెలుపు
- నాలుగు రాష్ట్రాలు దాదాపు స్వీప్ చేశాం
- దేశ హితం కోసమే నిరంతర ఆలోచన
- భారత ఎన్నికల క్రతువు గొప్పది: ప్రధాని మోదీ



(చైతన్య రథం): భారత ఎన్నికల ప్రక్రియను చూసి ప్రజలంతా గర్వపడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనంతరం దేశ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ ఎన్నికల వల్లే మన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందన్నారు. "రాష్ట్రాల్లో ఎన్డీయేకు గొప్ప విజయం దక్కింది. 1962 తర్వాత ఏ ప్రభుత్వం కూడా మూడోసారి అధికారంలోకి రాలేదు. సబ్ కా సాథ్.. సబ్కా వికాస్.. నినాదంతోనే మేం మూడుసార్లు అధికారంలోకి వచ్చాం. ఒడిశాలో భాజపా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. పూరీ జగన్నాథుడి ఆశీర్వాదంతో అక్కడ విజయం దక్కింది. ఏపీ, ఒడిశా రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు. ఏపీలో చంద్రబాబు నేతృత్వంలో గొప్ప గెలుపు సాధించాం. తెలంగాణలో మా సీట్లు రెండింతలు పెరిగాయి అని మోదీ వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఢిల్లీలో దాదాపు క్లీన్ స్వీప్ చేశామన్నారు. దేశంలోని కోట్లమంది మహిళలు ఆశీర్వదించారని, పేద ప్రజలకు సేవ చేసేందుకు మరింత ఉత్సాహంగా ఉన్నామని మోదీ అన్నారు. మేం రాకముందు దేశ ప్రజలు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారని, 2014కి ముందు అన్ని పత్రికలలో కుంభకోణాలే కనిపించేవని అంటూ, మా సేవలు చూసే ప్రజలు మూడోసారి పట్టం కట్టారన్నారు. ఈసారి మహిళలు భారీగా ఓటింగులో పాల్గొని గత రికార్డులు తిరగరాశారన్నారు. 12 కోట్లమందికి సురక్షిత తాగునీరు అందించామని, నాలుగు కోట్లమంది పేదలకు పక్కా ఇళ్లు కట్టించామని మోదీ స్పష్టం చేశారు. 'దేశ హితం కోసం నిత్యం ఆలోచిస్తాం.. ఆ దిశగా అడుగులు వేస్తాం. మేం చేపట్టిన పనుల వల్ల దేశం ప్రగతిపథంలో పయనిస్తోంది. మీ ఆశీర్వాదమే నిరంతరం పనిచేసేందుకు నాకు ప్రేరణ కలిగిస్తోంది. మీరిచ్చిన స్ఫూర్తితో రోజుకు 18గంటలు పనిచేస్తున్నా' అని దేశ ప్రజలను ఉద్దేశించి మోదీ అన్నారు. 'సార్వత్రిక ఎన్నికలు.. మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు. మన ఎన్నికలను ప్రపంచ దేశాలు ఎంతో ఉత్సాహంతో చూశాయి. ఎన్నికల క్రతువులో పాల్గొన్న ప్రతి ఓటరుకూ అభినందనలు" అని మోదీ వ్యాఖ్యానించారు.

---

## బూతునేతల మూతులు పగిలాయి!

- వాళ్లు వాడిన భాషే కొంపముంచింది..
- అంబటి, సీదిరి, జోగి, పేర్ని, వల్లభనేని ఓటమి



అమరావతి (చైతన్య రథం): ఏపీ ఎన్నికల్లో విస్పష్ట తీర్పుతో వైకాపాకు చుక్కలు చూపించారు రాష్ట్రజనం. ఫలితాల్లో ఆ పార్టీ కనీస స్థాయిలో ప్రభావం చూపలేక సింగిల్ డిజిట్‌కే పరిమితమైంది. వైసీపీ ఘోర పరాభవానికి లెక్కలేనన్ని కారణాలు. వాటిలో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఆ పార్టీ మంత్రులు, ముఖ్యనేతల పైత్యప్రకోపం. వాళ్లు వాడిన భాష. వైకాపాపట్ల ప్రజలకు చులకన భావం కలగడానికి పధాన కారణం భాషే. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజకీయాల్లో విపరీత పోకడలు మొదలయ్యాయి. రాజకీయ ప్రత్యర్థుల్ని ఆగర్భ శత్రువుల్లా చూడటం, రాయలేని రీతిలో తిట్టించడాన్ని వారి పనితీరుకు కొలమానంగా వైకాపా అగ్రనాయకత్వం భావించింది.

### అధిష్ఠానం మెప్పు కోసం..

అధికారంలోవున్న పార్టీపై విమర్శలు, ఆరోపణలు సహజం. వాటికి హుందాగా సమాధానం చెప్పే పద్ధతి వైసీపీ వచ్చిన తరువాత పోయింది. బాధ్యత గల పదవుల్లో ఉన్న మంత్రులు సైతం.. చిన్న మాటంటే చాలు బూతుల పంచాంగానికి దిగుతారు. అంబటి రాంబాబు, సీదిరి అప్పలరాజు, జోగి రమేశ్, రోజాతోపాటు తొలి రెండున్నరేళ్లు మంత్రులుగా పనిచేసిన కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ వాడిన భాష అత్యంత జుగుప్సాకరం. ప్రతిపక్ష నేతల విమర్శలకు హుందాగా సమాధానం చెప్పాల్సిన వాళ్లు.. ప్రతిపక్ష నేతలపై ఇష్టారీతిన బూతు పురాణంతో విరుచుకుపడ్డారు. ప్రజలు వినలేని, రాయలేని పదాలతో తిట్టిపోశారు. అసభ్య పదజాలం వాడితేనే తమ అధిష్ఠానం వద్ద మార్కులు పడతాయని భావించారు. పార్టీ అధినేత మనసెరిగిన కొందరు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు వారి స్థాయిని, హోదాను మర్చిపోయారు. శాసనసభలో ఉన్నామా? బహిరంగ సభలో మాట్లాడుతున్నామా? అన్నది కూడా చూసుకోకుండా ప్రతిపక్ష పార్టీల నాయకుల్ని దారుణమైన బూతులు తిట్టించడం పరిపాటిగా మారింది.

### పదేపదే చంద్రబాబు, పవన్‌పై వ్యక్తిగత విమర్శలు

తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, నారా లోకేశ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా వైకాపా మంత్రులు వ్యవహరించారు. శాసనసభ ప్రతిష్ఠను మంటగలిపారు. నిండు సభలో చంద్రబాబుపై కొందరు వైకాపా ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రతిపక్ష నేతగా ఆయనకున్న హక్కును కూడా కాలరాశారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా నియంతృత్వ పోకడలతో నడుపుతున్న కౌరవ సభలో ఉండలేనంటూ చంద్రబాబు బయటకు వెళ్లారు. మళ్లీ సీఎంగానే అడుగు పెడతానంటూ శపథం చేశారు. మరోవైపు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని ఉద్దేశించి సీఎం జగన్ సహా మంత్రులు పదేపదే వ్యాఖ్యలు చేశారు. మూడు పెళ్లిళ్లంటూ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చంద్రబాబు కుటుంబంతో పాటు పవన్‌పై వైసీపీ నేతలు వాడిన భాష ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. ఎన్నికల్లో దాని ప్రభావం ప్రజా తీర్పు రూపంలో స్పష్టంగా వెల్లడైంది. బూతుల్లో ఆరితేరిన వారంతా నేడు ఓటమి పాలయ్యారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్న అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేట ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. గుడివాడలో కొడాలి నాని, పెనమలూరులో జోగి రమేశ్, పలాసలో సీదిరి అప్పలరాజు, నగరిలో ఆర్కే రోజాకు ఓటమి తప్పలేదు. మచిలీపట్నం నుంచి పేర్ని నాని తన కుమారుడు క్రిష్ణమూర్తి (కిట్టు)ని బరిలోకి దించినా పరాజయం తప్పలేదు.

- 21 స్థానాలతో కూటమి ఎంపీ అభ్యర్థులదే హవా
- తెదేపా 16, బీజేపీ 3, జనసేన 2 స్థానాలు
- 22 నుంచి 4 స్థానాలకు పడిపోయిన వైకాపా
- కూటమి అభ్యర్థుల మెజారిటీలు లక్షల్లో..
- వైసీపీ అభ్యర్థుల మెజారిటీలు కేవలం వేలల్లో
- గెలిచిన స్థానాల్లోనూ వైసీపీ పట్ల వ్యతిరేకత

# కసితీరా.. కుమ్మేశారు!

అమరావతి (చైతన్య రథం): ఏపీ లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థులను కసితీరా ఓడించారు. మొత్తం 25 పార్లమెంట్ స్థానాల్లో 21 స్థానాలతో కూటమి అభ్యర్థులు హవా చూపిస్తే... వైసీపీ భారీ ఓటమితో నాలుగు స్థానాలకు పరిమితమైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో కేవలం మూడు పార్లమెంట్ స్థానాలను మాత్రమే గెలుచుకున్న తెలుగుదేశం పార్టీ, వర్తమాన ఎన్నికల్లో 16 స్థానాలను కైవసం చేసుకుంది. కూటమి పక్షాలైన బీజేపీ 3 స్థానాలు గెలిస్తే.. జనసేన 2 స్థానాల్లో విజయం సాధించింది. వైకాపా 4 స్థానాలు గెలుచుకుంది. కూటమి అభ్యర్థుల్లో అధికశాతం 2 లక్షలకుపైగా మెజార్టీలతో విజయం సాధిస్తే.. వైసీపీ అభ్యర్థులు మెజార్టీలు కేవలం వేలకే పరిమితమైంది. అంటే, గెలిచిన స్థానాల్లోనూ వైసీపీపట్ల ప్రజల్లో వ్యతిరేకత కనిపించడం విశేషం.

విశాఖపట్నంలో తెదేపా అభ్యర్థి ఎం భరత్ తన సమీప ప్రత్యర్థి, వైకాపా అభ్యర్థి బొత్స ఝాన్సీలక్ష్మిపై 504247 ఓట్ల మెజార్టీతో విజయ దుందుభి మోగించారు. గుంటూరులో తెదేపా అభ్యర్థి డా.పెమ్మసాని చంద్రశేఖర్, వైకాపా అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యపై 3,44,695 ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. అమలాపురంలో తెదేపా అభ్యర్థి గంటి హరీష్ వైకాపా అభ్యర్థి రాపాక వరప్రసాదరావుపై 342196 ఓట్ల మెజార్టీ సాధించారు. శ్రీకాకుళంలో తెదేపా అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు వైకాపా అభ్యర్థి పేరాడ తిలక్‌పై దాదాపు 327901 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. విజయవాడలో తెదేపా అభ్యర్థి కేశినేని చిన్ని తన సోదరుడు కేశినేని నానిపై 2,82,085 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. నరసాపురంలో భాజపా అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస వర్మ వైకాపా అభ్యర్థి గూడూరి ఉమాబాలపై 276802 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నెల్లూరులో తెదేపా అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వైకాపా అభ్యర్థి విజయసాయిరెడ్డిపై దాదాపు 245902 లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. విజయనగరంలో తెదేపా అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడు వైకాపా అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్‌పై 249351 ఓట్ల తేడాతో విజయం సాధించారు. రాజమండ్రిలో భాజపా అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి వైకాపా అభ్యర్థి గూడూరి శ్రీనివాసులుపై 239139 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కాకినాడలో జనసేన అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్ వైకాపా అభ్యర్థి చలమశెట్టి సునీల్‌పై 229491 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. చిత్తూరులో తెదేపా అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు వైకాపా అభ్యర్థి ఎన్ రెడ్డప్పపై 220479 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. అనకాపల్లిలో భాజపా అభ్యర్థి సీఎం రమేశ్ వైకాపా అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుపై 296530 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బాపట్లలో తెదేపా అభ్యర్థి టీ కృష్ణప్రసాద్ వైకాపా అభ్యర్థి నందిగం సురేష్‌పై 202941 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మచిలీపట్నంలో జనసేన అభ్యర్థి వల్లభనేని బాలశౌరి వైకాపా అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖరరావుపై 223179 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నరసరావుపేటలో తెదేపా అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వైకాపా అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్‌పై 1,59,729 ఓట్ల మెజార్టీతో జయకేతనం ఎగురవేశారు. తిరుపతిలో వైకాపా అభ్యర్థి గురుమూర్తి భాజపా అభ్యర్థి వరప్రసాదరావుపై కేవలం 14569 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నంద్యాలలో తెదేపా అభ్యర్థి బైరెడ్డి శబరి వైకాపా అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిపై 111975 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. హిందూపురంలో తెదేపా అభ్యర్థి బీకే పార్థసారథి వైకాపా అభ్యర్థి శాంతపై 125607 మెజార్టీతో విజయం సాధించారు. కడపలో వైకాపా అభ్యర్థి వైఎస్ అవినాశ్‌రెడ్డి సమీప ప్రత్యర్థి, తెదేపా అభ్యర్థి భూపేష్ సుబ్బరామి రెడ్డిపై 62695 ఓట్ల అధిక్యంతో విజయం సాధించారు. అనంతపురంలో తెదేపా అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, వైకాపా అభ్యర్థి ఎం శంకర నారాయణపై 188555 మెజార్టీతో విజయం సాధించారు. రాజంపేటలో వైకాపా అభ్యర్థి మిథున్‌రెడ్డి భాజపా అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డిపై 76071 మెజార్టీతో విజయం సాధించారు. కర్నూలులో తెదేపా అభ్యర్థి బస్తిపాటి నాగరాజు వైకాపా అభ్యర్థి బీవై రామయ్యపై 111298 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు. అరకులో వైకాపా అభ్యర్థి తనూజారాణి భాజపా అభ్యర్థి కొత్తపల్లి గీతపై 50580 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఒంగోలులో తెదేపా అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై 48542 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.

### బీఆర్ఎస్ భూస్థాపితం!

## తెలంగాణలో ఖాతా తెరవని గులాబీ పార్టీ

అహంకారానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపించే కేసీఆర్ పార్టీ బీఆర్ఎస్‌కు తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు రిక్తహస్తం చూపించారు. మొత్తం 17 లోక్‌సభ స్థానాల్లో ఆ పార్టీకి ఒక్కటి కూడా దక్కకపోగా రెండు మినహా అన్ని స్థానాల్లోనూ డిపాజిట్ కోల్పోయింది. ఖమ్మం, మహబూబాబాద్ స్థానాల్లో మాత్రమే ఆ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే బీఆర్ఎస్ ఓట్లు 23 శాతం మేర తగ్గాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చెరో 8 స్థానాలు గెలుచుకోగా, ఎంఐఎం ఒక సీటు గెలుచుకుంది. ఈ ఫలితాలతో తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు దిమ్మతిరిగిపోయింది. అందరూ అంచనా వేసినట్టుగానే.. కేసీఆర్ పార్టీ నేడు రాజకీయంగా అస్తమయం దిశగా పతనమవుతోంది. అత్యంత దారుణ, దయనీయ స్థితికి చేరిపోయింది. మొత్తం 17 స్థానాల్లో ఎక్కడా ఒక్క చోట కూడా.. బలమైన పోటీ ఇవ్వలేక పోయింది. మొత్తం 17 స్థానాల్లో రెండు, మూడైనా గెలుస్తామని బీఆర్ఎస్ సీనియర్లు చెప్పుకొచ్చారు. మెదక్ కచ్చితంగా తమదేనని కూడా అనుకున్నారు. కానీ.. అక్కడ కూడా.. బీఆర్ఎస్ బలమైన పోటీ ఇవ్వలేక పోయింది. దీంతో పార్టీ ఆవిర్భావం తర్వాత.. తొలిసారి లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. 2002లో పార్టీని పెట్టిన తర్వాత నుంచి ఇప్పటి వరకు కూడా.. బీఆర్ఎస్ లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చింది. వాస్తవానికి తెలంగాణ సాధన జరిగి కేవలం దశాబ్ద కాలమే అయింది. ఇంకా, నాటి ఉద్యమాలు.. సంగతులు, అరెస్టులు కూడా.. కళ్ల ముందు కనిపిస్తున్నాయి. మరి ఇలాంటి సమయంలోనూ.. కేసీఆర్ బలమైన పోటీ ఇవ్వలేకపోయారు. గత ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చావు దెబ్బ తగిలిన పార్టీని ఉన్న మూడు నెలల కాలాన్ని సద్వినియోగం చేసుకుని లోటుపాట్లు సరిచేసుకునే ప్రయత్నం ఎక్కడా చేయలేదు. పైగా.. దొరల పాలన అన్న విమర్శలను కూడా.. కేసీఆర్ బలంగా తిప్పికొట్టలేక పోయారు.

కానీ, ఇప్పుడు కేవలం పుష్కర కాలంలోనే.. బీఆర్ఎస్‌కు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేకుండా పోవడంతో ఆ పార్టీ మనుగడే ప్రమాదంలో పడిందని చెప్పాలి. ఎన్నికల సమయంలో తాను ప్రధాని రేసులో ఉన్నానని కేసీఆర్ అదే పనిగా ప్రచారం చేసుకున్నారు. వైనాట్ అంటూ కేఏ పాల్ తరహాలో మాట్లాడారు. ఏపీలో జగన్ గెలుస్తారంటూ తన జోస్యం వినిపించారు. జగన్ విజయంపై తనకు సమాచారం ఉందని అదే పనిగా వ్యాఖ్యలు చేశారు. అది ఆయన కోరిక కావచ్చు కానీ.. తనకు తెలంగాణలో ఒక్క సీటు కూడా రాదన్న సమాచారం ఆయనకు ఎవరూ ఇవ్వలేదేమో కానీ ఇప్పుడు పరువు పోయింది. అడ్డగోలు రాజకీయాలు చేసిన ఫలితంగానే బీఆర్ఎస్ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. ఇప్పుడు కనీస బలం కూడా లేకపోవడంతో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు అంతా పక్క చూపులు చూడటం ఖాయంగా కనిపిస్తోంది. ఎన్నికలు అయిపోయాక తన పార్టీలో ఎంత మంది ఉంటారో.. ఎంత మంది వెళ్లిపోతారో అన్న సమాచారం అయినా కేసీఆర్‌కు ఉందో లేదో మరి !

### అఖండ విజయం అందించిన

## ప్రజలకు పాతర్ల కృతజ్ఞతలు

*- పార్టీ జాతీయ కార్యాలయం వద్ద అంబరాన్నంటిన సంబరాలు*

అమరావతి: ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి అఖండ విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అభినందనలు తెలిపారు. తెలుగుదేశం కూటమి 160 స్థానాలకు పైగా సాధించటంతో మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం వద్ద కార్యకర్తలు, నేతలు మంగళవారం ఘనంగా సంబరాలు చేసుకున్నారు. వేలాదిమంది తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాతర్ల రమేష్ ఈ ఉత్సవాల్లో పాల్గొని టీడీపీ, యువగళం జెండాలను ఊపుతూ, ప్రజలందరికీ ధన్యావాదాలు తెలిపారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు సహకరించిన రాష్ట్ర ప్రజల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం కార్యాలయానికి కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా చేరుకుని చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విజయోత్సవాల్లో పాతర్ల రమేష్‌తో పాటు, తెలుగుదేశం రాష్ట్ర నాయకులు పోలుమట్ల ప్రేమ్ కుమార్, నాయకులు ముత్యాల పార్థసారథి, యడ్లపల్లి ప్రభాకర్. బొందలపాటి శరత్, శిగిరిశెట్టి హరిబాబు, నల్లూరి మురళీకృష్ణ, రావూరి విజయానంద్, దాసరి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో విజయోత్సవాలు



అమరావతి: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక విజయాలను కైవసం చేసుకుందని,ఈ విజయాన్ని చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తున్నామని తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు, మీడియా కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్ అన్నారు.

మంగళ వారం విడుదలైన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి అప్రతిహాత విజయం సాధించిన నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సమాచార హక్కు విభాగం ఆధ్వ ర్యాన తెలుగుదేశం నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గుర జాల మాలాద్రి, టీడీపీ సమాచార హక్కు రాష్ట్ర విభాగం ఇన్‌చార్జ్ గంగాధర్ నాయకత్వంలో టీడీ జనార్దన్ కేక్ కట్‌చేశారు. నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో మరో 30ఏళ్ళ పాటు రాష్ట్ర ప్రజలకు నిరంతరాయంగా టీడీపీ సేవలందిస్తుందని టీడీ జనార్దన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు పాతర్ల రమేష్, ఎస్‌పీ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి క్లీన్‌స్వీప్... మట్టికరిచిన వైసీపీ

### ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేసిన సయ్యద్ రఫీ



అమరావతి (చైతన్యరథం): 'రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి సునామీ సృష్టించింది. 164కి స్థానాలతో ప్రభంజనం సృష్టించింది. వైనాట్ 175 అంటూ విర్రవీగిన వైసీపీ బొక్కబోర్లా పడింది. మూడుపార్టీలు మూకుమ్మడిగా ఫ్యాన్ రెక్కలు విరిగ్గొట్టి పక్కన పడేశాయి. సింహం సింగిల్‌గా వస్తుందంటూ సవాళ్లు చేసిన జగన్‌కు, ఆయన పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా గల్లంతు చేశారు. పేదల ముసుగేసుకున్న పెత్తందారీ జగన్‌ను తరిమికొట్టారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని ఏకపక్ష విజయం నమోదైంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి తిరుగులేని విజయంతో చరిత్ర సృష్టించింది.' అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాలపై మంగళవారం అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్నికల ఫలితాలు తాము ఊహించిన విధంగానే వచ్చాయని, సునామీ వస్తే ఊళ్లకు ఊళ్లు గల్లంతైనట్లే ఈ ఎన్నికల్లో వైసీపీ అడ్రస్ కూడా గల్లంతైంది. ఈ ప్రభంజనంలో మంత్రులు, ఎమ్మెల్యేలు కొట్టుకుపోయారు. జగన్ దోపిడికి, అవినీతికి, దౌర్జన్యానికి రాష్ట్రంలో ప్రజలు పెద్ద ఎత్తున సునామిలా ఓట్లేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేశాడు. దాని ఫలితమే ఈ విజయం. ఏ ఈవీఎమ్ తెరిచినా హలో ఏపీ.. బైబై వైసీపీ అనే తీర్పే కనిపించింది. కౌంటిగ్ ప్రారంభం నుంచే కూటమి ప్రభంజనం స్పష్టమైంది. ఏ దశలోనూ టీడీపీ అభ్యర్థులు వెనుదిరిగి చూసుకోలేదు. పెద్దిరెడ్డి మినహా.. జగన్ మంత్రివర్గ సహచరులంతా మట్టికరిచారు. బొత్స, ధర్మాన వంటి సీనియర్ నేతలనూ ఓటర్లు ఇంటికి పంపారు. శాఖలను పట్టించుకోకుండా, ప్రతిపక్షాలపై నోరుపారేసుకోవడమే పనిగా పెట్టుకున్న మంత్రుల జతకాలనూ ఓటర్ల మడతపెట్టేశారని సయ్యద్ రఫీ వ్యాఖ్యానించారు.

# మూడోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వమే

- ఎన్డీయే కూటమికి 294 సీట్లు
- గట్టి పోటీ నిచ్చిన ఇండియా కూటమి
- కాంగ్రెస్‌కు పెరిగిన సీట్లు
- దక్షిణ భారతదేశం, ఒరిస్సాలో పుంజుకున్న ఎన్డీయే
- ఉత్తర ప్రదేశ్‌లో కాషాయ పార్టీకి ఎదురుదెబ్బ

ఢిల్లీ: 2024 సాధారణ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించింది. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటుకానుంది. మంగళవారం వెలువడిన ఫలితాల్లో లోక్‌సభలోని మొత్తం 543 స్థానాలకు గాను ఎన్డీయే కూటమి 294 సీట్లను గెల్చుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన 272 స్థానాలను అధిగమించి మరో 22స్థానాలు అధికంగా రావడంతో ఎన్డీయే ప్రభుత్వ ఏర్పాటు ఖాయమయిపోయింది. కాగా ఇండియా కూటమి గట్టి పోటీ నిచ్చింది. 231 స్థానాల్లో ఇండియా కూటమి విజయం సాధించింది. కాగా 18 స్థానాల్లో ఇతరులు గెలుపొందారు. గత ఎన్నికలతో పోల్చుకుంటే బీజేపీకి 62 సీట్లు తగ్గాయి. గత ఎన్నికల్లో బీజేపీకి 303 సీట్లు రాగా ఈసారి 241 సీట్లకే పరిమితమయింది. మొత్తంగా ఎన్డీయే సీట్లు చూసుకుంటే గత ఎన్నికల్లో 354 ఉండగా ప్రస్తుతం 294 సీట్ల వరకు వచ్చాయి. సీట్లు తగ్గినప్పటికీ ప్రభుత్వాన్ని మాత్రం ఎన్డీయేనే ఏర్పాటుచేయనుంది. ఇక ఇండియా కూటమి బాగా పుంజుకున్నప్పటికీ మ్యాజిక్ ఫిగర్‌కు మాత్రం చేరుకోలేకపోయింది. గత ఎన్నికల్లో ఇండియా కూటమికి 94 సీట్లు ఉండగా ఈసారి 231 సీట్లు సాధించింది. ఇండియా కూటమిలో ప్రధాన భాగాస్వామి అయిన కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో 52 సీట్లు సాధించగా ఈసారి ఆ సంఖ్య 99కి పెరిగింది.

## దక్షిణాదిలో పుంజుకున్న ఎన్డీయే

దక్షిణ భారత దేశంలో ఈసారి ఎన్డీయే మంచి ఫలితాలను రాబట్టింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలకు గాను 21 స్థానాలను గెలుచుకుంది. ఇందులో టీడీపీ 16, బీజేపీ 3, జనసేన పార్టీ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణాలోనూ బీజేపీ మంచి ప్రదర్శన చేసింది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో 4 సీట్లు ఉండగా ఈసారి 8 సీట్లకు పెంచుకుంది. దీంతో కేరళలో తొలిసారి బీజేపీ బోణీ చేసింది. త్రిస్సూర్ నుంచి సీనీ నటుడు సురేష్ గోపీ విజయం సాధించారు. కర్నాటకలో గత ఎన్నికల్లో 26 స్థానాల్లో బీజేపీ గెలుపొందగా ఈసారి కొంతమేరకు తగ్గినప్పటికీ 19 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఒరిస్సాలో బీజేపీ పూర్తిస్థాయి ఆధిపత్యాన్ని చూపింది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో 8 సీట్లు సాధించగా ఈసారి ఏకంగా ఆ సంఖ్య 19 స్థానాలకు పెరిగింది.

## గుజరాత్,మధ్యప్రదేశ్,ఢిల్లీలో బిజెపి హవా

ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు తగ్గట్లే గుజరాత్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, చత్తీస్‌ఘర్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ మంచి ఫలితాలను రాబట్టింది. మధ్యప్రదేశ్‌లో గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనే రిపీట్ చేస్తూ ఈ ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసింది. 29 స్థానాలను గాను 29 స్థానాలనూ గెలుచుకుంది. అలాగే ఢిల్లీలోనూ ఏడు స్థానాలకు ఏడు స్థానాలను బీజేపీ గెలుచుకుంది.

ఇక గుజరాత్‌లోనూ 26 స్థానాలు ఉండగా ఈసారి బీజేపీ 25 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత గుజరాత్‌లో ఒక్క సీటును గెలవగల్గింది. చత్తీస్‌ఘర్‌లో 11 స్థానాలకు గాను 10 స్థానాల్లో బీజేపీ విజయదుందుభీ మ్రోగించింది. ఉత్తరాఖండ్‌లోని ఐదు స్థానాలకు గాను ఐదు, హిమాచల్ ప్రదేశ్‌లో నాలుగు స్థానాలకు గాను నాలుగు స్థానాలను బీజేపీ గెలుచుకుంది.

## ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, బెంగాల్లో బీజేపీకి ఎదురుదెబ్బలు

ఎన్డీయే కూటమికి 350 సీట్లు పైగా వస్తాయని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసినప్పటికీ పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిబెంగాల్లో బీజేపీతోపాటు ఎన్డీయే కూటమి సభ్యులు సత్తా చూపించలేకపోవడంతో కూటమి సీట్ల సంఖ్య 300లోపే పరిమితం కావాల్సి వచ్చింది. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లో గత ఎన్నికల మాదిరి ఈసారీ 60కి పైగా సీట్లు వస్తాయని బీజేపీ ఆశించినప్పటికీ 37స్థానాలకే ఎన్డీయే పరిమితం కావాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో 64సీట్లు సాధించింది. ఉత్తరప్రదేశ్‌లోనే దాదాపు 30సీట్లు వరకు తగ్గాయి. ఇక మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమికి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్, ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ, శివసేన ఉద్దవ్ ఠాక్రే పార్టీలతో కూడి మహా వికాస్ ఘాడి మంచి ఫలితాలను సాధించింది. ఈ రాష్ట్రంలో ఇండియా కూటమికి 29 స్థానాలు రాగా ఎన్డీయే 18 స్థానాల్లోకే పరిమితం అయ్యింది. బెంగాల్లో బీజేపీ ఈసారి బాగా పుంజుకుంటుందని అందరూ భావించారు. కానీ గత ఎన్నికల్లో వచ్చిన 19 సీట్లును కూడా నిలుపుకోలేకపోయింది. ఈసారి కేవలం 11 సీట్లును మాత్రమే పొందగల్గింది. రాజస్థాన్‌లోనూ బీజేపీకి ఎదురు దెబ్బలు తగిలాయి. ఈ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 25 సీట్లుకు గాను 25 సీట్లు ఎన్డీయేకే రాగా ఈసారి మాత్రం 14 సీట్లుకు మాత్రమే పరిమితమయింది. 11 సీట్లను కోల్పోయింది. హర్యానాలోనూ ఇదే పరిస్థితి బీజేపీకి ఎదురయ్యింది. గత ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలవగా ఈసారి మాత్రం ఐదు సీట్లకు మాత్రమే పరిమితమయ్యింది.

## గట్టిపోటీ నిచ్చిన ఇండియా కూటమి

అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఇండియా కూటమి గట్టిపోటీ నిచ్చింది. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో పూర్తిస్థాయి అధిపత్యాన్ని చూపించింది. తమిళనాడులో 39 స్థానాలకు గాను 39 స్థానాలను ఇండియా కూటమి గెలుచుకుంది. కేరళలో 20 స్థానాలకు గాను 19 స్థానాలు ఇండియా కూటమి ఖాతాలో చేరాయి. మహారాష్ట్రలో 48 స్థానాలకు గాను ఇండియా కూటమి 29 స్థానాలను చేజిక్కించుకుంది. పశ్చిమ బెంగాల్లో 42 స్థానాల్లో 30 స్థానాలను ఇండియా కూటమి గెల్చుకుంది. బీహార్‌లో మాత్రం ఇండియా కూటమి ఆశించనంతగా రాణించలేకపోయింది. ఈ రాష్ట్రంలో 40 స్థానాలు ఉండగా 9 స్థానాల్లో మాత్రమే ఇండియా కూటమి గెలిచింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధించింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 52 స్థానాలు ఉండగా...ఆ సంఖ్య 99కి పెరిగింది.

| రాష్ట్రం | మొత్తం సీట్లు | ఎన్డీయే | ఇండియా | ఇతరులు | రాష్ట్రం | మొత్తం సీట్లు | ఎన్డీయే | ఇండియా | ఇతరులు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఉత్తరప్రదేశ్ | 80 | 37 | 42 | 1 | ఉత్తరాఖండ్ | 5 | 5 | 0 | 0 |
| మహారాష్ట్ర | 48 | 20 | 27 | 1 | జమ్ము కాశ్మీర్ | 5 | 2 | 2 | 1 |
| పశ్చిమబెంగాల్ | 42 | 10 | 32 | 0 | హిమాచల్ ప్రదేశ్ | 4 | 4 | 0 | 0 |
| బీహార్ | 40 | 34 | 7 | 0 | గోవా | 2 | 1 | 1 | 0 |
| తమిళనాడు | 39 | 1 | 38 | 0 | మణిపూర్ | 2 | 0 | 2 | 0 |
| మధ్యప్రదేశ్ | 29 | 29 | 0 | 0 | మేఘాలయా | 2 | 0 | 1 | 1 |
| కర్నాటక | 28 | 18 | 10 | 0 | త్రిపుర | 2 | 2 | 0 | 0 |
| గుజరాత్ | 26 | 25 | 1 | 0 | దాద్రా, డామన్ అండ్ డియు | 2 | 1 | 0 | 1 |
| ఆంధ్రప్రదేశ్ | 25 | 21 | 0 | 4 | సిక్కిం | 1 | 1 | 0 | 0 |
| రాజస్థాన్ | 25 | 14 | 10 | 1 | అండమాన్ | 1 | 1 | 0 | 0 |
| ఒడిస్సా | 21 | 19 | 1 | 1 | చండీఘర్ | 1 | 0 | 1 | 0 |
| కేరళ | 20 | 1 | 18 | 1 | లధక్ | 1 | 0 | 0 | 1 |
| తెలంగాణ | 17 | 8 | 8 | 1 | లక్ష్యదీప్ | 1 | 0 | 1 | 0 |
| జార్ఖండ్ | 14 | 9 | 5 | 0 | పుదచ్చేరి | 1 | 0 | 1 | 0 |
| అస్సాం | 14 | 10 | 3 | 0 | మిజోరం | 1 | 0 | 0 | 1 |
| పంజాబ్ | 13 | 0 | 10 | 3 | నాగాలాండ్ | 1 | 0 | 1 | 0 |
| చత్తీస్‌ఘర్ | 11 | 10 | 1 | 0 | | | | | |
| హర్యానా | 10 | 5 | 5 | 0 | | | | | |
| ఢిల్లీ | 7 | 7 | 0 | 0 | మొత్తం | 543 | 294 | 231 | 18 |

## ఎన్డీయే కూటమి సీట్లు

| పార్టీ పేరు | సీట్ల సంఖ్య |
|---|---|
| బీజేపీ | 241 |
| టీడీపీ | 16 |
| జెడీయు | 12 |
| శివసేన | 7 |
| ఎల్‌జేపీ | 5 |
| జెడి(ఎస్) | 2 |
| జనసేన | 2 |
| అర్ఎల్‌డి | 2 |
| ఎడిఎల్ | 1 |
| ఏజీపీ | 1 |
| ఏజీఎస్‌యుపి | 1 |
| హెచ్ఎఎంస్ | 1 |
| ఎన్‌సిపి | 1 |
| ఎస్‌కెఎం | 1 |
| యుపిపిఎల్ | 1 |
| మొత్తం | 294 |

## ఇండియా కూటమి సీట్లు

| | |
|---|---|
| కాంగ్రెస్ | 99 |
| ఎస్‌పి | 34 |
| ఎఐటీసి | 31 |
| డిఎంకే | 21 |
| శివసేన(యుటిబి) | 9 |
| ఎన్‌సిపి(ఎస్‌పి) | 7 |
| అర్‌జేడీ | 5 |
| సిపిఐ(ఎం) | 4 |
| ఆప్ | 3 |
| ఐయుఎంఎల్ | 3 |
| జెఎంఎం | 3 |
| సీపీఐ | 2 |
| సీపీఐ(ఎంఎల్) | 2 |
| జెఎన్‌కే | 2 |
| విసికె | 2 |
| ఎండిఎంకె | 1 |
| అర్ఎస్‌పి | 1 |
| మొత్తం | 231 |

## ఫలితాలు మోదీ, బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ: రాహుల్ గాంధీ

ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల్లో ప్రజాతీర్పును గౌరవిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ అని వ్యాఖ్యానించారు.

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపథ్యంలో మంగళవారం ఆయన ఏఐసీసీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కేవలం ఒక రాజకీయ పార్టీకి వ్యతిరేకంగా పోరాడలేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బీజేపీతోపాటు పరిపాలనా వ్యవస్థలు, ఇంటెలిజెన్స్ సంస్థలు, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)లతోనూ పోరాడాల్సి వచ్చిందన్నారు. ప్రధాని మోదీ, గౌతం అదానీ మధ్య సంబంధాన్ని ప్రజలు సరిగ్గానే అర్థం చేసుకున్నారన్నారు.

# జాతీయ స్థాయిలో బోల్తా కొట్టిన ఎగ్జిట్ పోల్స్

ఢిల్లీ: మరోసారి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయేనే కేంద్రంలో అధికారంలోకి రాబోతోందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. భాజపాకు సొంతంగా 300 సీట్లు వస్తాయని జోస్యం చెప్పాయి. ఇండియా కూటమికి 200 సీట్లు రావడం కష్టమేనని పేర్కొన్నాయి. కానీ, ఎగ్జిట్ పోల్స్ మేసిన అంచనాలు... వాస్తవంలో గతి తప్పాయి. ఎన్డీయే కూటమి మెజారిటీ మార్కు దాటినా... ఇండియా కూటమి మాత్రం అంచనాలను మించి రాణించింది. దాని ఫలితం దలాల్ స్ట్రీట్‌లో స్పష్టంగా కనిపించింది. సుమారు 30 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైంది. భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 350 సీట్లకు తక్కువ రావని ప్రముఖ ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఇండియా టుడే- యాక్సిస్ మై ఇండియా, ఏబీపీ- సీ ఓటర్, టుడేస్ చాణక్య, రిపబ్లిక్‌పీమార్క్ వంటి ప్రముఖ సర్వేలన్నీ ఎన్డీయేకు బంపర్ మెజారిటీ అంటూ అంచనా వేశాయి. అందుకు భిన్నంగా ఎన్డీయే కూటమి 300 సీట్లలో పే పరిమితమైంది. ఇండియా కూటమి 230కి పైగా స్థానాల్లో విజయం సాధించింది. ఇతరులు 19 స్థానాల్లో సత్తా చాటారు. 2019 ఎన్నికల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో మెజారిటీ స్థానాల్లో భాజపా విజయం సాధించింది. ఈసారి కూడా ఆ పార్టీ అదే స్థాయిలో రాణిస్తుందని సర్వే సంస్థలు అంచనా వేశాయి. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో ఆ పార్టీ బలపడనుందని జోస్యం చెప్పాయి. ఒడిశాలో పుంజుకోవడంతో పాటు తమిళనాడు, కేరళలోనూ బోణీ కొడుతుందని అంచనా వేశాయి.

ఉత్తర్‌ప్రదేశ్‌లో ఎన్డీయే కూటమికి గట్టి దెబ్బ తగిలింది. 80 స్థానాలకు గాను ఎన్డీయే కూటమికి 36 స్థానాలు రాగా... ఇండియా కూటమి 48 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మహారాష్ట్రలో 48 స్థానాలకు గాను ఎన్డీయే కూటమికి 18 స్థానాలు రాగా... ఇండియా కూటమికి29 స్థానాలు వచ్చాయి. పశ్చిమ బెంగాల్‌లో గతంలో 18 స్థానాలు రాగా... ఈ సారి ఆరు తగ్గాయి. తృణమూల్ కాంగ్రెస్ దాదాపు 30 స్థానాల్లో సత్తా చాటింది. దీంతో భాజపా అంచనాలు తలకిందులయ్యాయి.

# గెలిచిన ప్రముఖులు

## వారణాసిలో మూడోసారి గెలిచిన ప్రధాని మోదీ





ప్రధాని మోదీ వరసుగా మూడోసారి ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుండి ఎంపీగా గెలుపొందారు. ఈసారి ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అజయ్ రాయిపై 1,52,513 ఓట్ల తేడాతో గెలుపొందారు. ప్రధాని మోదీకి 6,12,970 ఓట్లు రాగా...అజయ్ రాయికి 4,60,457 ఓట్లు లభించాయి. కాగా గత రెండు ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో ప్రధాని మోదీ గెలవగా ఈసారి మాత్రం మెజార్టీ చాలా తగ్గింది. 2019లో ప్రధానికి 4 లక్షల 79 వేల మెజార్టీ రాగా, 2014లో 3 లక్షల 71 వేల మెజార్టీ లభించింది. కానీ ఈసారి ఎన్నికల్లో కేవలం లక్షా 52 వేల మెజార్టీ మాత్రమే లభించింది.

### ఇండోర్‌లో బీజేపీ అభ్యర్థి చారిత్రాత్మక విజయం

**పదకొండు లక్షల మెజార్టీతో గెలుపు**

ఇండోర్ లోక్‌సభ స్థానంలో బీజేపీ నేత శంకర్ లల్వానీ సరికొత్త రికార్డు సృష్టించారు. ఆయన ఏకంగా 11.72 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిచి చరిత్ర సృష్టించారు. భాజపా నేత ప్రీతమ్ ముండే 6.9 లక్షల ఓట్ల మెజార్టీ రికార్డును లల్వానీ బద్దలు కొట్టారు. ఇక్కడ ఆఖరి నిమిషంలో కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. దీంతో కాంగ్రెస్ పార్టీకి నోటాకు ఓట్లు వేయమని కోరగా ఇక్కడ నోటాకు 2.18 లక్షల ఓట్లు లభించాయి.

### రెండు చోట్లా రాహుల్ గాంధీ గెలుపు

కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ ఈసారి పోటీ చేసిన రెండు స్థానాల్లోనూ విజయం సాధించారు. కేరళలోని వయనాడ్‌లో వరుసగా రెండోసారి గెలుపొందారు. అక్కడ తన సమీప ప్రత్యర్థి సీపీఐకి చెందిన యానీ రాజా 3.5 లక్షలకు పైగా మెజార్టీ సాధించారు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని కంచుకోట అయిన రాయ్‌బరేలీలోనూ 3.7 లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు.

### మండిలో కంగన రనౌత్ విజయం

బాలీవుడ్ నటి కంగనా రనౌత్ తన తొలి ప్రయత్నంలోనే విజయం సాధించారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మండి స్థానం నుండి బీజేపీ తరపున పోటీ చేసిన ఆమె తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన విక్రమాదిత్య సింగ్‌పై 71 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

### అమిత్ షా ఘన విజయం

గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి పోటీచేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారీ మెజార్టీతో గెలుపొందారు. తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి సోనాల్ రమణ్‌భాయ్‌పై 3,96,512 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మొత్తం పోలైన ఓట్లలో అమిత్ షాకు 5,06,731 ఓట్లు రాగా, రమణ్‌భాయ్‌కి 1,10,219 ఓట్లు పోలయ్యాయి. ఇక బహుజన్ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన మహమ్మద్ అనీశ్ దేశాయ్‌కి డిపాజిట్ దక్కలేదు. ఆయనకు 3,244 ఓట్లు మాత్రమే వచ్చాయి.

### మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ విజయం

మాజీ క్రికెటర్ యూసఫ్ పఠాన్ ఎంపీగా విజయం సాధించారు. ఈసారి ఎన్నికల్లో టీఎంసీ తరపున పశ్చిమబెంగాల్లోని బర్హంపూర్ నుండి ఆయన పోటీ చేశారు. తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన అధీర్ రంజన్ చౌదరిపై 76 వేల ఓట్ల మెజార్టీతో గెలిచారు.

### గుణ నుండి కేంద్ర మంత్ర జ్యోతిరాదిత్య విజయం

మధ్యప్రదేశ్‌లోని గుణ లోక్‌సభ స్థానం నుంచి కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా విజయం సాధించారు. తొలి నుంచి గుణ స్థానంపై తనకు గల పట్టును తిరిగి సాధించారు. తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థి యద్వేంద్రరావు దేశ్‌రాజ్ సింగ్‌పై సింధియా 4.44 లక్షల పై చిలుకు మెజార్టీతో గెలిచారు.

### అఖిలేష్ యాదవ్ గెలుపు



సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ మరోసారి కన్నౌజ్ నుండి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి బీజేపీకి చెందిన సుబ్రత్ పాఠక్‌పై లక్షా 72 వేల మెజార్టీతో విజయం సాధించారు.

### బారామతి నుండి సుప్రియా సూలే విజయం



మహారాష్ట్రలోని బారామతిలో తన బంధువు, తన సోదరుడి భార్య అయిన సునేత్ర పవార్‌తో తలపడిన ఎన్‌సిపి సుప్రియా సూలే విజయం సాధించారు. పోటా పోటీగా సాగిన పోరులో 20 వేల మెజార్టీతో సుప్రియా సూలే విజయం సాధించారు.

# ఓడిన ప్రముఖులు

## కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి ఓటమి





యూపీలోని ఆమేథిలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీకి ఈసారి చేదు అనుభవం ఎదురైంది. ఇదే స్థానం నుండి గతంలో రాహుల్ గాంధీపై విజయం సాధించి సంచలనం సృష్టించిన స్మృతి ఇరానీ ఈసారి ఎన్నికల్లో ఓడిపోయింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన గాంధీ కుటుంబానికి నమ్మకస్తుడైన కిశోరీలాల్ శర్మ చేతిలో 1.5 లక్షల ఓట్ల తేడాతో ఓడిపోయారు.

### సుల్తాన్ పూర్‌లో మేనకాగాంధీ ఔట్



ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సుల్తాన్ పూర్ నుంచి సిట్టింగ్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి మేనకాగాంధీ ఓటమి పాలయ్యారు. మేనకాగాంధీపై ఎస్పీ అభ్యర్థి రాంభువాల్ నిషాద్ ఆధిపత్యం ప్రదర్శించారు.

### స్వతంత్ర అభ్యర్థి చేతిలో ఓడిన ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ఓటమి చవిచూశారు. స్వతంత్ర్య అభ్యర్థి అబ్దుల్ రషీద్ షేక్ చేతిలో ఆయన పరాజయం పాలయ్యారు.

నార్త్ కశ్మీర్‌లో విక్టరీ కొట్టిన రషీద్‌కు ఒమర్ కంగ్రాట్స్ తెలిపారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓటమిని అంగీకరిస్తున్నట్లు ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఓటర్లు తమ మనోగతాన్ని వెల్లడించారని, అదే కీలకమని ఆయన అన్నారు. అబ్దుల్ రషీద్‌కు 350858 ఓట్లు పోలయ్యాయి. ఒమర్ అబ్దుల్లాకు 191124 ఓట్లు పడ్డాయి. దీంతో 1,59,734 ఓట్ల తేడాతో ఒమర్ ఓటమి పాలయ్యారు.

57 ఏళ్ల రషీద్ అయిదేళ్ల పాటు తీహార్ జైలులో ఉన్నారు. యూఏపీఏ చట్టం కింద గతంలో అతన్ని అరెస్టు చేశారు. స్వతంత్ర్య అభ్యర్థిగా ఈ సారి ఆయన పోటీ చేశారు. ఆయన తరపున ఇద్దరు కుమారులు తీవ్ర ప్రచారం చేశారు. బారాముల్లాలో అయిదో దశలో భాగంగా మే 20వ తేదీన ఎన్నికలు జరిగాయి.

### ఓడిన ప్రజ్వల్ రేవణ్ణ

లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొన్న మాజీ



ప్రధాని దేవే గౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణ ఈసారి ఎన్నికల్లో ఓడిపోయాడు. అతను హసన్ స్థానం నుండి ఎంపీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రేయస్ పాటిల్ చేతిలో 43వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

### మెహబూబాపై ఆధ్యాత్మిక నేత మియాన్ అల్తాఫ్ అహ్మద్ గెలుపు

జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఈసారి ఎన్నికల్లో కంగుతిన్నారు. అనంతనాగ్ స్థానంలో పోటీ చేసిన ఆమె బకేర్వాల్, గుజ్జర్ సామాజిక వర్గాల నుంచి ఆధ్యాత్మికనేతగా పేరొందిన మియాన్ అల్తాఫ్ అహ్మద్ చేతిలో 2.3 లక్షల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు.

# విజయదుందుభి మోగించిన హ్యాట్రిక్ వీరులు

## విజయదరహాసంతో వరుసగా మూడోసారి అసెంబ్లీలోకి అడుగు

అమరావతి (చైతన్యరథం): ఏపీ ఎన్నికల్లో కూటమి అఖండ విజయం సాధించింది. 175లో ఏకంగా 166 చోట్ల విజయదుందుభి మోగించింది. మరోవైపు టీడీపీ సొంతంగానే 135 స్థానాల్లో విజయం సాధించింది. టీడీపీకి చెందిన పలువురు అభ్యర్థులు 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచారు. శ్రీకాకుళం జిల్లాలో ఇచ్ఛాపురంలో బెందాళం అశోక్, టెక్కలిలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి పిరియా విజయపై 35 వేలకు పైగా ఆధిక్యంతో అశోక్ గెలుపొందగా.. దువ్వాడ శ్రీనివాస్ (వైసీపీ)పై 32 వేలకు పైగా మెజార్టీతో అచ్చెన్నాయుడు జయకేతనం ఎగురవేశారు. హిందూపురంలో నందమూరి బాలకృష్ణ మూడోసారి గెలిచారు. తన ప్రత్యర్థి అభ్యర్థి అయిన ఎన్. దీపికపై 32597 ఓట్ల మెజారిటీతో గెలిచారు. వీరితో పాటు నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం), గొట్టిపాటి రవి (అద్దంకి), ఏలూరి సాంబశివరావు (పర్చూరు), గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు), గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్), నిమ్మల రామానాయుడు (పాలకొల్లు) హ్యాట్రిక్ విజయాలు నమోదు చేశారు.

మరోవైపు ఎంపీల్లో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు వరుసగా మూడోసారి గెలిచారు. ఇక పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కుప్పం నుంచి వరసగా 8వసారి గెలిచి... ఎక్కడైతే తనకు అవమానం జరిగిందో అదే అసెంబ్లీలోకి విజయదరహాసంతో అడుగుపెట్టబోతున్నారు.

చైతన్యరథం





ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడికి పార్టీ నాయకులు, శ్రేణులు ఘనస్వాగతం పలికారు. బాణసంచా పేల్చి ఉత్సాహంగా నృత్యాలు చేశారు. సీఎం.. సీఎం అంటూ నినాదాలు చేశారు. కాగా కార్యాలయంలోకి వచ్చిన చంద్రబాబు.. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు.







## సంబరాల్లో తెదేపా

ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం సాధించడంతో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఇతర కుటుంబ సభ్యులంతా కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా లోకేశ్ తన తల్లి భువనేశ్వరిని ప్రేమగా ముద్దాడారు. చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు విక్టరీ సింబల్ చూపిస్తూ రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు చేరుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు భారీగా సంబరాలు చేసుకుంటూ.. చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.













**శ్రీకాకుళం: ఇచ్ఛాపురం**
బెందాళం అశోక్
సమీప ప్రత్యర్థి : పిరియా విజయ
మెజారిటీ : 30793

**పలాస**
గౌతు శిరీష
సమీప ప్రత్యర్థి : సీదిరి అప్పలరాజు
మెజారిటీ : 40350

**టెక్కలి**
కింజరాపు అచ్చెన్నాయుడు
సమీప ప్రత్యర్థి : దువ్వాడ శ్రీనివాస్
మెజారిటీ : 34435

**పాతపట్నం**
మామిడి గోవిందరావు
సమీప ప్రత్యర్థి : రెడ్డి శాంతి
మెజారిటీ : 26527

**శ్రీకాకుళం**
గొండు శంకర్
సమీప ప్రత్యర్థి : ధర్మాన ప్రసాద రావు
మెజారిటీ : 52521

**ఆమదాలవలస**
కూన రవికుమార్
సమీప ప్రత్యర్థి : తమ్మినేని సీతారాం
మెజారిటీ : 35032

**నరసన్నపేట**
బగ్గు రమణ మూర్తి
సమీప ప్రత్యర్థి : ధర్మాన కృష్ణదాస్
మెజారిటీ : 13322



**ఎచ్చెర్ల**
ఎన్. ఈశ్వరరావు (BJP)
సమీప ప్రత్యర్థి : గొర్లె కిరణ్ కుమార్
మెజారిటీ : 29089

**రాజాం (ఎస్సీ)**
కోండ్రు మురళీమోహన్
సమీప ప్రత్యర్థి : తలే రాజేష్
మెజారిటీ : 20722

**చీపురుపల్లి**
కళా వెంకట్రావు
సమీప ప్రత్యర్థి : బొత్స సత్యనారాయణ
మెజారిటీ : 11971

**గజపతినగరం**
కొండపల్లి శ్రీనివాస్
సమీప ప్రత్యర్థి : బొత్స అప్పలనర్సయ్య
మెజారిటీ : 25301

**నెల్లిమర్ల**
లోకం మాధవి (JSP)
సమీప ప్రత్యర్థి : బడ్డుకొండ అప్పలనాయుడు
మెజారిటీ : 39829

**విజయనగరం**
విజయలక్ష్మీ గజపతిరాజు
సమీప ప్రత్యర్థి : కోలగట్ల వీరభద్రస్వామి
మెజారిటీ : 60609

**బొబ్బిలి**
రంగారావు (బేబి నాయన)
సమీప ప్రత్యర్థి : ఎస్‌వి చిన అప్పలనాయుడు
మెజారిటీ : 44646



**శృంగవరపుకోట**
కోళ్ల లలితకుమారి
సమీప ప్రత్యర్థి : కడుబండి శ్రీనివాసరావు
మెజారిటీ : 38790

**భీమిలి**
గంటా శ్రీనివాసరావు
సమీప ప్రత్యర్థి : ముత్తంశెట్టి శ్రీనివాసరావు
మెజారిటీ : 92401

**విశాఖపట్నం తూర్పు**
వెలగపూడి రామకృష్ణబాబు
సమీప ప్రత్యర్థి : ఎంవీవీ సత్యనారాయణ
మెజారిటీ : 70677

**విశాఖపట్నం దక్షిణం**
వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్ (JSP)
సమీప ప్రత్యర్థి : వాసుపల్లి గణేష్
మెజారిటీ : 64594

**విశాఖపట్నం ఉత్తరం**
పి. విష్ణు కుమార్ రాజు (BJP)
సమీప ప్రత్యర్థి : కె.కె.రాజు
మెజారిటీ : 47534

**విశాఖపట్నం పశ్చిమం**
పీజీవీఆర్ నాయుడు(గణబాబు)
సమీప ప్రత్యర్థి : ఆడారి ఆనంద్
మెజారిటీ : 35104

**గాజువాక**
పల్లా శ్రీనివాసరావు
సమీప ప్రత్యర్థి : గుడివాడ అమర్ నాథ్
మెజారిటీ : 95235



**పాలకొండ (ఎస్టీ)**
నిమ్మక జయకృష్ణ (JSP)
సమీప ప్రత్యర్థి : విశ్వాసరాయి కళావతి
మెజారిటీ : 13291

**కురుపాం (ఎస్టీ)**
తోయక జగదీశ్వరి
సమీప ప్రత్యర్థి : పాముల పుష్పశ్రీవాణి
మెజారిటీ : 23500

**పార్వతీపురం (ఎస్సీ)**
బోనెల విజయ్ చంద్ర
సమీప ప్రత్యర్థి : అలజంగి జోగారావు
మెజారిటీ : 24414

**సాలూరు (ఎస్టీ)**
గుమ్మిడి సంధ్యా రాణి
సమీప ప్రత్యర్థి : పీడిక రాజన్నదొర
మెజారిటీ : 13733

**అరకు (ఎస్టీ)**
రేగం మత్స్యలింగం
సమీప ప్రత్యర్థి : రాజారావు పంగా (BJP)
మెజారిటీ : 31877

**పాడేరు (ఎస్టీ)**
గిడ్డి ఈశ్వరి
సమీప ప్రత్యర్థి : మత్స్యరాస విశ్వేశ్వరరాజు
మెజారిటీ : 19338

**రంప చోడవరం (ఎస్టీ)**
మిరియాల శిరీష
సమీప ప్రత్యర్థి : నాగులాపల్లి ధనలక్ష్మి
మెజారిటీ : 9139



**చోడవరం**
కేఎస్ఎన్ఎస్ రాజు
సమీప ప్రత్యర్థి : కరణం ధర్మశ్రీ
మెజారిటీ : 42189

**మాడుగుల**
బండారు సత్యనారాయణ మూర్తి
సమీప ప్రత్యర్థి : ఈర్లె అనూరాధ
మెజారిటీ : 28826

**అనకాపల్లి**
కొణతాల రామకృష్ణ (JSP)
సమీప ప్రత్యర్థి : మలసాల భరత్‌కుమార్
మెజారిటీ : 65764

**పెందుర్తి**
పంచకర్ల రమేష్ బాబు (JSP)
సమీప ప్రత్యర్థి : అన్నంరెడ్డి అదీప్ రాజ్
మెజారిటీ :

**యలమంచిలి**
సుందరపు విజయ్ కుమార్ (JSP)
సమీప ప్రత్యర్థి : యూవీ రమణమూర్తి రాజు
మెజారిటీ : 81870

**పాయకరావుపేట (ఎస్సీ)**
వంగలపూడి అనిత
సమీప ప్రత్యర్థి : కంబాల జోగులు
మెజారిటీ : 43727

**నర్సీపట్నం**
చింతకాయల అయ్యన్నపాత్రుడు
సమీప ప్రత్యర్థి : పెట్ల ఉమాశంకర గణేష్
మెజారిటీ : 24676



**తుని**
యనమల దివ్య
సమీప ప్రత్యర్థి : దాడిశెట్టి రాజా
మెజారిటీ : 15177

**ప్రత్తిపాడు**
వరుపుల సత్యప్రభ
సమీప ప్రత్యర్థి : వరుపుల సుబ్బారావు
మెజారిటీ : 38768

**పిఠాపురం**
పవన్ కల్యాణ్ (JSP)
సమీప ప్రత్యర్థి : వంగా గీత
మెజారిటీ : 70279

**కాకినాడ రూరల్**
పంతం వెంకటేశ్వరరావు (JSP)
సమీప ప్రత్యర్థి : కురసాల కన్నబాబు
మెజారిటీ : 72040

**పెద్దాపురం**
నిమ్మకాయల చినరాజప్ప
సమీప ప్రత్యర్థి : దవులూరి దొరబాబు
మెజారిటీ : 40451

**కాకినాడ పట్టణం**
వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)
సమీప ప్రత్యర్థి : ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి
మెజారిటీ : 56572

**జగ్గంపేట**
జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
సమీప ప్రత్యర్థి : తోట నర్సింహం
మెజారిటీ : 52676



**రామచంద్రపురం**
వాసంశెట్టి సుభాష్
సమీప ప్రత్యర్థి : పిల్లి సూర్యప్రకాశ్
మెజారిటీ : 26291

**ముమ్మిడివరం**
దాట్ల సుబ్బరాజు
సమీప ప్రత్యర్థి : పొన్నాడ వెంకట సతీష్ కుమార్
మెజారిటీ : 38736

**అమలాపురం (ఎస్సీ)**
అయితాబత్తుల ఆనందరావు
సమీప ప్రత్యర్థి : పినిపె విశ్వరూప్
మెజారిటీ : 38628

**రాజోలు (ఎస్సీ)**
దేవ వరప్రసాద్ (JSP)
సమీప ప్రత్యర్థి : గొల్లపల్లి సూర్యారావు
మెజారిటీ : 39011

**పి.గన్నవరం (ఎస్సీ)**
గిడ్డి సత్యనారాయణ (JSP)
సమీప ప్రత్యర్థి : విప్పర్తి వేణుగోపాల్
మెజారిటీ : 33367

**కొత్తపేట**
బండారు సత్యానందరావు
సమీప ప్రత్యర్థి : చిర్ల జగ్గిరెడ్డి
మెజారిటీ : 56479

**మండపేట**
వేగుళ్ల జోగేశ్వరరావు
సమీప ప్రత్యర్థి : తోట త్రిమూర్తులు
మెజారిటీ : 44435



**అనపర్తి**
నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి (BJP)
సమీప ప్రత్యర్థి : ఎస్.సూర్యనారాయణరెడ్డి
మెజారిటీ : 20850

**రాజానగరం**
బత్తుల బలరామకృష్ణ (JSP)
సమీప ప్రత్యర్థి : జక్కంపూడి రాజా
మెజారిటీ : 34049

**రాజమహేంద్రవరం పట్టణం**
ఆదిరెడ్డి వాసు
సమీప ప్రత్యర్థి : మార్గాని భరత్ రామ్
మెజారిటీ : 71404

**రాజమహేంద్రవరం గ్రామీణం**
గోరంట్ల బుచ్చయ్య చౌదరి
సమీప ప్రత్యర్థి : చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ
మెజారిటీ : 64090

**గోపాలపురం (ఎస్సీ)**
మద్దిపాటి వెంకటరాజు
సమీప ప్రత్యర్థి : తానేటి వనిత
మెజారిటీ : 26784

**నిడదవోలు**
కందుల దుర్గేష్ (JSP)
సమీప ప్రత్యర్థి : గెడ్డం శ్రీనివాస్ నాయుడు
మెజారిటీ : 33304

**కొవ్వూరు (ఎస్సీ)**
ముప్పిడి వెంకటేశ్వరరావు
సమీప ప్రత్యర్థి : తలారి వెంకట్రావు
మెజారిటీ : 33946



**ఆచంట**
పితాని సత్యనారాయణ
సమీప ప్రత్యర్థి : చెరుకువాడ శ్రీరంగనాథరాజు
మెజారిటీ : 26402

**పాలకొల్లు**
నిమ్మల రామానాయుడు
సమీప ప్రత్యర్థి : గుడాల శ్రీహరి గోపాలరావు
మెజారిటీ : 67945

**నరసాపురం**
బొమ్మిడి నాయకర్ (JSP)
సమీప ప్రత్యర్థి : ముదునూరి నాగరాజ వరప్రసాదరాజు
మెజారిటీ : 49738

**భీమవరం**
పులపర్తి ఆంజనేయులు (JSP)
సమీప ప్రత్యర్థి : గ్రంధి శ్రీనివాస్
మెజారిటీ : 66974

**ఉండి**
రఘురామకృష్ణరాజు
సమీప ప్రత్యర్థి : పీవీఎల్ నరసింహరాజు
మెజారిటీ : 56777

**తణుకు**
అరిమిల్లి రాధాకృష్ణ
సమీప ప్రత్యర్థి : కారుమూరి వెంకట నాగేశ్వరరావు
మెజారిటీ : 72121

**తాడేపల్లిగూడెం**
బొలిశెట్టి శ్రీనివాస్ (JSP)
సమీప ప్రత్యర్థి : కొట్టు సత్యనారాయణ
మెజారిటీ : 62492



**ఉంగుటూరు**
పత్సమట్ల ధర్మరాజు (JSP)
సమీప ప్రత్యర్థి : పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు)
మెజారిటీ : 44945

**దెందులూరు**
చింతమనేని ప్రభాకర్
సమీప ప్రత్యర్థి : కొఠారు అబ్బయ్య చౌదరి
మెజారిటీ : 26266

**ఏలూరు**
బడేటి రాధాకృష్ణ
సమీప ప్రత్యర్థి : ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)
మెజారిటీ : 62388

**పోలవరం (ఎస్టీ)**
చిర్రి బాలరాజు
సమీప ప్రత్యర్థి : తెల్లం రాజ్యలక్ష్మి
మెజారిటీ : 7935

**చింతలపూడి (ఎస్సీ)**
సొంగా రోషన్
సమీప ప్రత్యర్థి : కంభం విజయరాజు
మెజారిటీ : 27766

**నూజివీడు**
కొలుసు పార్థసారథి
సమీప ప్రత్యర్థి : మేకా వెంకట ప్రతాప్ అప్పారావు
మెజారిటీ : 12378

**కైకలూరు**
కామినేని శ్రీనివాసరావు (BJP)
సమీప ప్రత్యర్థి : దూలం నాగేశ్వరరావు
మెజారిటీ : 45273



**గన్నవరం**
యార్లగడ్డ వెంకట్రావు
సమీప ప్రత్యర్థి : వల్లభనేని వంశీ మోహన్
మెజారిటీ : 37628

**గుడివాడ**
వెనిగండ్ల రాము
సమీప ప్రత్యర్థి : కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని)
మెజారిటీ : 52000

**పెడన**
కాగిత కృష్ణప్రసాద్
సమీప ప్రత్యర్థి : ఉప్పాల రమేశ్ (రాము)
మెజారిటీ : 38123

**మచిలీపట్నం**
కొల్లు రవీంద్ర
సమీప ప్రత్యర్థి : పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)
మెజారిటీ : 50242

**అవనిగడ్డ**
మండలి బుద్ధప్రసాద్ (JSP)
సమీప ప్రత్యర్థి : సింహాద్రి రమేశ్ బాబు
మెజారిటీ :

**పామర్రు (ఎస్సీ)**
వర్ల కుమార రాజా
సమీప ప్రత్యర్థి : కైలే అనిల్ కుమార్
మెజారిటీ : 46434

**పెనమలూరు**
బోడె ప్రసాద్
సమీప ప్రత్యర్థి : జోగి రమేష్
మెజారిటీ : 59915



**తిరువూరు (ఎస్సీ)**
కొలికపూడి శ్రీనివాస్
సమీప ప్రత్యర్థి : నల్లగట్ల స్వామిదాస్
మెజారిటీ : 21874

**విజయవాడ పశ్చిమ**
సుజనా చౌదరి (BJP)
సమీప ప్రత్యర్థి : షేక్ ఆసిఫ్
మెజారిటీ : 47032

**విజయవాడ సెంట్రల్**
బోండా ఉమామహేశ్వరరావు
సమీప ప్రత్యర్థి : వెలంపల్లి శ్రీనివాసరావు
మెజారిటీ : 68886

**విజయవాడ తూర్పు**
గద్దె రామ్మోహన రావు
సమీప ప్రత్యర్థి : దేవినేని అవినాష్
మెజారిటీ : 49640

**మైలవరం**
వసంత వెంకట కృష్ణప్రసాద్
సమీప ప్రత్యర్థి : ఎస్ తిరుపతిరావు
మెజారిటీ : 42829

**నందిగామ (ఎస్సీ)**
తంగిరాల సౌమ్య
సమీప ప్రత్యర్థి : మొండితోక జగన్మోహన్‌రావు
మెజారిటీ : 27395

**జగ్గయ్యపేట**
శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
సమీప ప్రత్యర్థి : సామినేని ఉదయభాను
మెజారిటీ : 15977



**తాడికొండ (ఎస్సీ)**
తెనాలి శ్రావణ్ కుమార్
సమీప ప్రత్యర్థి : మేకతోటి సుచరిత
మెజారిటీ : 39606

**మంగళగిరి**
నారా లోకేశ్
సమీప ప్రత్యర్థి : మురుగుడు లావణ్య
మెజారిటీ : 91413

**పొన్నూరు**
ధూళిపాళ్ల నరేంద్ర కుమార్
సమీప ప్రత్యర్థి : అంబటి మురళీకృష్ణ
మెజారిటీ : 32915

**తెనాలి**
నాదెండ్ల మనోహర్ (JSP)
సమీప ప్రత్యర్థి : అన్నాబత్తుని శివకుమార్
మెజారిటీ : 48112

**ప్రత్తిపాడు (ఎస్సీ)**
బూర్ల రామాంజనేయులు
సమీప ప్రత్యర్థి : బాలసాని కిరణ్‌కుమార్
మెజారిటీ : 42015

**గుంటూరు పశ్చిమ**
గల్లా మాధవి
సమీప ప్రత్యర్థి : విడదల రజని
మెజారిటీ : 51150

**గుంటూరు తూర్పు**
మహ్మద్ నజీర్
సమీప ప్రత్యర్థి : షేక్ నూరి ఫాతిమా
మెజారిటీ : 31962



**పెదకూరపాడు**
భాష్యం ప్రవీణ్
సమీప ప్రత్యర్థి : నంబూరు శంకరరావు
మెజారిటీ : 21089

**చిలకలూరిపేట**
ప్రత్తిపాటి పుల్లారావు
సమీప ప్రత్యర్థి : కె.మనోహర్ నాయుడు
మెజారిటీ : 33262

**నరసరావుపేట**
చదలవాడ అరవిందబాబు
సమీప ప్రత్యర్థి : గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి
మెజారిటీ : 19705

**సత్తెనపల్లి**
కన్నా లక్ష్మీనారాయణ
సమీప ప్రత్యర్థి : అంబటి రాంబాబు
మెజారిటీ : 27836

**వినుకొండ**
జీవీ ఆంజనేయులు
సమీప ప్రత్యర్థి : బొల్లా బ్రహ్మనాయుడు
మెజారిటీ : 30267

**గురజాల**
యరపతినేని శ్రీనివాసరావు
సమీప ప్రత్యర్థి : కాసు మహేశ్ రెడ్డి
మెజారిటీ : 29486

**మాచర్ల**
జూలకంటి బ్రహ్మానందరెడ్డి
సమీప ప్రత్యర్థి : పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి
మెజారిటీ : 33318

చైతన్యరథం



**వేమూరు (ఎస్సీ)**
నక్కా ఆనంద్ బాబు
సమీప ప్రత్యర్థి : వరికూటి అశోక్ బాబు
మెజారిటీ : 22021

**రేపల్లె**
అనగాని సత్యప్రసాద్
సమీప ప్రత్యర్థి : ఈవూరు గణేష్
మెజారిటీ : 39947

**బాపట్ల**
వేగేశన నరేంద్రకుమార్
సమీప ప్రత్యర్థి : కోన రఘుపతి
మెజారిటీ : 27768

**పర్చూరు**
ఏలూరి సాంబశివరావు
సమీప ప్రత్యర్థి : ఎడం బాలాజీ
మెజారిటీ : 24013

**అద్దంకి**
గొట్టిపాటి రవికుమార్
సమీప ప్రత్యర్థి : పి. హనిమి రెడ్డి
మెజారిటీ : 24890

**చీరాల**
మద్దులూరి మాలకొండయ్య యాదవ్
సమీప ప్రత్యర్థి : కరణం వెంకటేష్
మెజారిటీ : 20984

**సంతనూతలపాడు (ఎస్సీ)**
బిఎన్ విజయకుమార్
సమీప ప్రత్యర్థి : నాగార్జున మేరుగ
మెజారిటీ : 30385



**యర్రగొండపాలెం**
తాటిపర్తి చంద్రశేఖర్
సమీప ప్రత్యర్థి : గూడూరి ఎరిక్షన్ బాబు
మెజారిటీ : 5477

**దర్శి**
బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : గొట్టిపాటి లక్ష్మి
మెజారిటీ : 2456

**ఒంగోలు**
దామచర్ల జనార్దన్ రావు
సమీప ప్రత్యర్థి : బాలినేని శ్రీనివాస రెడ్డి
మెజారిటీ : 34026

**కొండపి (ఎస్సీ)**
డోలా బాల వీరాంజనేయస్వామి
సమీప ప్రత్యర్థి : ఆదిమూలపు సురేష్
మెజారిటీ : 24756

**మార్కాపురం**
కందుల నారాయణ రెడ్డి
సమీప ప్రత్యర్థి : అన్నా రాంబాబు
మెజారిటీ : 13979

**గిద్దలూరు**
ముత్తుముల అశోక్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : కుందురు నాగార్జున రెడ్డి
మెజారిటీ : 973

**కనిగిరి**
ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి
సమీప ప్రత్యర్థి : దద్దాల నారాయణ యాదవ్
మెజారిటీ : 14604



**కందుకూరు**
ఇంటూరి నాగేశ్వరరావు
సమీప ప్రత్యర్థి : బుర్రా మధుసూదన్ యాదవ్
మెజారిటీ : 18558

**కావలి**
కావ్య కృష్ణా రెడ్డి
సమీప ప్రత్యర్థి : రామిరెడ్డి ప్రతాప్ కుమార్
మెజారిటీ : 38946

**ఆత్మకూరు**
ఆనం రాంనారాయణ రెడ్డి
సమీప ప్రత్యర్థి : మేకపాటి విక్రమ్ రెడ్డి
మెజారిటీ : 7576

**కోవూరు**
వేమిరెడ్డి ప్రశాంతి రెడి
సమీప ప్రత్యర్థి : నల్లపురెడ్డి ప్రసన్న కుమార్
మెజారిటీ : 54583

**నెల్లూరు పట్టణం**
పి. నారాయణ
సమీప ప్రత్యర్థి : ఎండీ ఖలీల్ అహ్మద్
మెజారిటీ : 72489

**నెల్లూరు రూరల్**
కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : ఆదాల ప్రభాకర్ రెడ్డి
మెజారిటీ : 34480

**ఉదయగిరి**
కాకర్ల సురేశ్
సమీప ప్రత్యర్థి : మేకపాటి రాజగోపాల్ రెడ్డి
మెజారిటీ : 9621



**సర్వేపల్లి**
సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి
సమీప ప్రత్యర్థి : కాకాణి గోవర్ధన్ రెడ్డి
మెజారిటీ : 16288

**గూడూరు (ఎస్సీ)**
పాశిం సునీల్ కుమార్
సమీప ప్రత్యర్థి : మేరిగ మురళీధర్
మెజారిటీ : 21192

**సూళ్లూరుపేట (ఎస్సీ)**
నెలవల విజయశ్రీ
సమీప ప్రత్యర్థి : కిలివేటి సంజీవయ్య
మెజారిటీ : 29115

**వెంకటగిరి**
కురుగొండ్ల రామకృష్ణ
సమీప ప్రత్యర్థి : నేదురుమల్లి రామ్‌కుమార్
మెజారిటీ : 16294

**తిరుపతి**
ఆరణి శ్రీనివాసులు (JSP)
సమీప ప్రత్యర్థి : భూమన అభినయ్ రెడ్డి
మెజారిటీ : 61956

**శ్రీకాళహస్తి**
బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : బియ్యపు మధుసూదన్ రెడ్డి
మెజారిటీ : 43304

**సత్యవేడు (ఎస్సీ)**
కోనేటి ఆదిమూలం
సమీప ప్రత్యర్థి : నూకతోటి రాజేశ్
మెజారిటీ : 3739



**రాజంపేట**
ఆకేపాటి అమరనాథ్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : బాల సుబ్రమణ్యం సుగవాసి
మెజారిటీ : 7016

**కోడూరు(ఎస్సీ)**
అరవ శ్రీధర్
సమీప ప్రత్యర్థి : కొరుముట్ల శ్రీనివాసులు
మెజారిటీ : 11101

**రాయచోటి**
మదనపల్లి రాం ప్రసాద్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : గడికోట శ్రీకాంత్ రెడ్డి
మెజారిటీ : 2495

**తంబళ్లపల్లె**
అచ్చెన్నాయుడు
సమీప ప్రత్యర్థి : దాసరిపల్లి జయచంద్రారెడ్డి
మెజారిటీ : 10103

**పీలేరు**
నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : చింతల రామచంద్రారెడ్డి
మెజారిటీ : 25081

**మదనపల్లె**
ఎమ్. షాజాన్ భాషా
సమీప ప్రత్యర్థి : నిసార్ అహ్మద్
మెజారిటీ : 5509

**పుంగనూరు**
పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి
సమీప ప్రత్యర్థి : చల్లా రామచంద్రారెడ్డి
మెజారిటీ : 6095



**చంద్రగిరి**
పులివర్తి వెంకట మణి ప్రసాద్
సమీప ప్రత్యర్థి : చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
మెజారిటీ : 43852

**నగరి**
గాలి భానుప్రకాష్
సమీప ప్రత్యర్థి : ఆర్.కె రోజా
మెజారిటీ : 45004

**గంగాధర నెల్లూరు (ఎస్సీ)**
వి.ఎమ్ థామస్
సమీప ప్రత్యర్థి : కృపాలక్ష్మి
మెజారిటీ : 26011

**చిత్తూరు**
గురజాల జగన్మోహన్
సమీప ప్రత్యర్థి : ఎమ్.సి విజయానందరెడ్డి
మెజారిటీ : 14604

**పూతలపట్టు (ఎస్సీ)**
కె. మురళీమోహన్
సమీప ప్రత్యర్థి : ఎమ్ సునీల్ కుమార్
మెజారిటీ : 15634

**పలమనేరు**
అమరనాథ్ రెడి
సమీప ప్రత్యర్థి : వెంకటె గౌడ్
మెజారిటీ : 20122

**కుప్పం**
శ్రీ నారా చంద్రబాబు నాయుడు
సమీప ప్రత్యర్థి : కే.ఆర్.జే భరత్
మెజారిటీ : 48006



**ఆళ్లగడ్డ**
భూమా అఖిల ప్రియ
సమీప ప్రత్యర్థి : బ్రిజేంధర్ రెడ్డి గంగుల
మెజారిటీ : 12037

**శ్రీశైలం**
బుడ్డా రాజశేఖర్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : శిల్పా చక్రపాణిరెడ్డి
మెజారిటీ : 6385

**నందికొట్కూరు (ఎస్సీ)**
జి. జయసూర్య
సమీప ప్రత్యర్థి : దారా సుధీర్
మెజారిటీ : 9792

**పాణ్యం**
గౌరు చరితారెడ్డి
సమీప ప్రత్యర్థి : కాటసాని రాంభూపాల్ రెడ్డి
మెజారిటీ : 40501

**నంద్యాల**
ఎన్.ఎం.డీ ఫరూక్
సమీప ప్రత్యర్థి : శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి
మెజారిటీ : 12333

**బనగానపల్లి**
బీ.సీ జనార్దన్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : కాటసాని రామిరెడ్డి
మెజారిటీ : 25565

**డోన్**
కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి
సమీప ప్రత్యర్థి : బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి
మెజారిటీ : 6049

చైతన్యరథం



| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| కర్నూలు | టీజీ భరత్ | ఏఎండీ ఇంతియాజ్ | 18876 |
| పత్తికొండ | కేఈ శ్యాంబాబు | కంగాటి శ్రీదేవి | 14211 |
| కోడుమూరు (ఎస్సీ) | బొగ్గుల దస్తగిరి | ఆదిమూలపు సతీష్ | 21583 |
| ఎమ్మిగనూరు | బీవీ జయనాగేశ్వర రెడ్డి | బుట్టా రేణుక | 15837 |
| మంత్రాలయం | బాలనాగిరెడ్డి | ఎన్ రాఘవేంద్రారెడ్డి | 12805 |
| ఆదోని | పీవీ పార్థసారధి (BJP) | వై.సాయి ప్రసాద్ రెడ్డి | 18164 |
| ఆలూరు | బి. విరూపాక్షి | బి. వీరభద్ర గౌడ్ | 2831 |



| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| అనంతపురం: రాయదుర్గం | కాల్వ శ్రీనివాసులు | మెట్టు గోవింద్‌రెడ్డి | 41659 |
| ఉరవకొండ | పయ్యావుల కేశవ్ | వై విశ్వేశ్వర్‌రెడ్డి | 21704 |
| గుంతకల్లు | గుమ్మనూరు జైరాం | వై వెంకటరామ్‌రెడ్డి | 6826 |
| తాడిపత్రి | జే సీ అస్మిత్ రెడ్డి | కేతిరెడ్డి పెద్దరెడ్డి | 27731 |
| సింగనమల | బండారు శ్రావణిశ్రీ | ఎం. వీరాంజనేయులు | 8788 |
| అనంతపురం పట్టణం | దగ్గుపాటి ప్రసాద్ | అనంత వెంకటరామిరెడ్డి | 23023 |
| కళ్యాణదుర్గం | అమిలినేని సురేంద్ర బాబు | తలారి రంగయ్య | 37734 |



| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| రాప్తాడు | పరిటాల సునీత | తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి | 23329 |
| మడకశిర | ఎం.ఎస్.రాజు | ఈర లక్కప్ప | 351 |
| హిందూపురం | నందమూరి బాలకృష్ణ | తిప్పేగౌడ నారాయణ్ దీపిక | 32597 |
| పెనుకొండ | ఎస్. సవితమ్మ | ఉష శ్రీచరణ్ | 33388 |
| పుట్టపర్తి | పల్లె సింధూరా రెడ్డి | దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి | 8760 |
| ధర్మవరం | వై.సత్య కుమార్ (BJP) | కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి | 3734 |
| కదిరి | కందికుంట వెంకట ప్రసాద్ | మక్బూల్ అహ్మద్ | 6265 |



| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| బద్వేల్ | దాసరి సుధ | బొజ్జా రోషన్న (బీజేపీ) | 18567 |
| కడప | రెడ్డప్పగారి మాధవీరెడ్డి | అంజాద్ భాషా | 18860 |
| పులివెందుల | వైఎస్ జగన్మోహన్ రెడ్డి | బీటెక్ రవి | 61687 |
| కమలాపురం | పుత్తా చైతన్య రెడ్డి | పోచిమ రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి | 25357 |
| జమ్మలమడుగు | ఆదినారాయణ రెడ్డి (BJP) | మూలే సుధీర్ రెడ్డి | 17191 |
| ప్రొద్దుటూరు | వరదరాజుల రెడ్డి | రాచమల్లు శివప్రసాద్ రెడ్డి | 22744 |
| మైదుకూరు | పుట్టా సుధాకర్ యాదవ్ | రఘునాథ్ రెడ్డి శెట్టిపల్లి | 20950 |




| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| శ్రీకాకుళం (ఎంపీ) | కింజరాపు రామ్మోహన్‌నాయుడు | తిలక్ పేరాడా | 327901 |
| విజయనగరం (ఎంపీ) | కలిశెట్టి అప్పలనాయుడు | బెల్లన చంద్రశేఖర్ | 249351 |
| విశాఖపట్నం (ఎంపీ) | ఎం. శ్రీ భరత్ | బొత్స ఝాన్సీలక్ష్మి | 504247 |
| అనకాపల్లి (ఎంపీ) | సీఎం. రమేష్ (BJP) | బూడి ముత్యాలనాయుడు | 296530 |
| నరసరావుపేట (ఎంపీ) | లావు శ్రీకృష్ణదేవరాయులు | అనిల్ కుమార్ యాదవ్ | 159729 |
| బాపట్ల (ఎంపీ) | తెన్నేటి కృష్ణ ప్రసాద్ | నందిగాం సురేష్ | 208031 |
| ఒంగోలు (ఎంపీ) | మాగుంట శ్రీనివాసులరెడ్డి | చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి | 47681 |



| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| కాకినాడ (ఎంపీ) | తంగెళ్ల ఉదయ కుమార్ | చలమలశెట్టి సునీల్ | 229491 |
| అమలాపురం (ఎస్సీ) (ఎంపీ) | జీ.ఎం హరీష్ | రాపాక వరప్రసాదరావు | 342196 |
| రాజమండ్రి (ఎంపీ) | దగ్గుబాటి పురంధేశ్వరి (బీజేపీ) | గూడూరి శ్రీనివాస్ | 239139 |
| నరసాపురం (ఎంపీ) | భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ (BJP) | ఉమాబాల గూడూరి | 276802 |
| నంద్యాల (ఎంపీ) | బైరెడ్డి శబరి | పోచా బ్రహ్మానందరెడ్డి | 111975 |
| కర్నూలు (ఎంపీ) | పంచలింగాల నాగరాజు | బి.వై రామయ్య | 111298 |
| అనంతపురం (ఎంపీ) | అంబికా లక్ష్మీనారాయణ | ఎం. శంకర్ నారాయణ | 188555 |



| నియోజకవర్గం | విజేత | సమీప ప్రత్యర్థి | మెజారిటీ |
|---|---|---|---|
| ఏలూరు (ఎంపీ) | పుట్టా మహేశ్ కుమార్ | కారుమూరి సునీల్ కుమార్ | 181857 |
| మచిలీపట్నం (ఎంపీ) | వల్లభనేని బాలశౌరి (జనసేన) | సింహాద్రి చంద్రశేఖర్ | 223179 |
| విజయవాడ (ఎంపీ) | కేశినేని శివనాథ్ (చిన్ని) | కేశినేని నాని | 282085 |
| గుంటూరు (ఎంపీ) | పెమ్మసాని చంద్రశేఖర్ | కిలారు రోశయ్య | 344695 |
| హిందూపురం(ఎంపీ) | బి.కే పార్థసారథి | జె. శాంతి | 132427 |
| నెల్లూరు (ఎంపీ) | వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి | వి. విజయసాయిరెడ్డి | 245902 |
| చిత్తూరు (ఎంపీ) | దగ్గుమళ్ల ప్రసాదరావు | ఎన్. రెడ్డెప్ప | 220479 |


కుల, మత, ప్రాంతాల కతీతంగా
జన హృదయ నేత! విజేత!